కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 354 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఏప్రిల్ 02, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur









## హెచ్‌సియూ భూ వివాదంపై

# ప్రభుత్వం దృష్టి

●మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష ●విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం ●బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం ●మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్,1(తెలుగు వెలుగు):** హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు

వివరాలు 2లో



## నేడు వక్ఫ్ బిల్లుపై

# సమగ్ర చర్చ

● బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్

● ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి

**న్యూఢిల్లీ,ఏప్రిల్1(తెలుగు వెలుగు):** నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్రం

వివరాలు 2లో

---

## హెచ్‌సీయూ భూముల్లో

# కాంగ్రెస్ విధ్వంసం

- ☛ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- ☛చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- ☛భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- ☛కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్1(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులు న్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును

వివరాలు 2లో



## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

**కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి**

**హైదరాబాద్,1(తెలుగు వెలుగు):** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్ పాలనలో

# రైతుల కళ్లల్లో నీళ్లు

- ☛ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- ☛రజతోత్సవ సభపై వరంగల్ నేతలో కేసిఆర్ చర్చ



**గజ్వేల్,ఏప్రిల్1(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యల తో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహి స్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం

వివరాలు 2లో

---



## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ



## లెక్కలు తీస్తే

# బొక్కలు విరుగుతాయ్

- ☛హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- ☛హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ☛ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్,1(తెలుగు వెలుగు):** హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేక పోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు.

వివరాలు 2లో

## పేదల ఇండ్ల కూల్చివేతకు

# వెళ్లిన బుల్డోజర్లు



- ☛మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- ☛రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ☛ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- ☛కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

## పేదల ఆత్మగౌరవం పెంచేలా

# సన్నబియ్యం పంపిణీ

☛మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్ ☛ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
☛మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య



తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరు కున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

(మొదటి పేజీ తరువాయి)

534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయిం చారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసనలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

- మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

**నల్లగొండ,ఏప్రిల్1(తెలుగు వెలుగు):** పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు-, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.



## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు.కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్సిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు.వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిద్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్ఠా త్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారంనాడు పార్లమెంటు- ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదంలభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు-2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటు న్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

- పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
- తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట,ఏప్రిల్1(తెలుగు వెలుగు):**అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు.

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్1(తెలుగు వెలుగు):** అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

### రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

**హైదరాబాద్,ఏప్రిల్1(తెలుగు వెలుగు):** త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల



నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.



14న జరగబోయే శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి , బీరప్ప స్వామి కామరాతి అమ్మవార్ల కల్యాణ మహోత్సవానికి భారతి నగర్ 111 డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డిని అహ్వానించిన తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కురుమ సంఘం నాయకులు,గ్రామ పెద్దలు.





సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఫసల్వాది గ్రామ శివారులో గల శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ చక్ర అకార దేవాలయం నిర్మాణ పనులను పరిశీలించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు శ్రీ మహేశ్వర సిద్ధాంతి గారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే జిఎంఆర్ దేవాలయాన్ని సందర్శించారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పురాతన పద్ధతులతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఆలయంలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సన్న బియ్యం.....పేదలకు నయ్యం.....ప్రతి పక్షాలకు కయ్యం.....ప్రజాపాలనలో పేదలకు జరుగుతున్న న్యాయం.....ఇదే రేవంతుకున్న ధ్యేయం.....కొనసాగాలి కాంగ్రేసు ప్రభుత్వ అధ్యాయంపదేళ్ల పాలనలో అప్పుల్లో కూరుకు పోయాంమరిన్ని మంచి పథకాలకు స్వాగతం పలుకుదాం.ఊట్ల గ్రామం రేషన్ షాపు లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం....



అందరికీ నమస్కారం జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరొక కీలక నిర్ణయంతో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది కావున జిన్నారం మండలంలోని గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి వారి గ్రామాల్లో గాల రేషన్ షాపుల వద్దకు వెళ్లి సాయంత్రం 4,గంటలకు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయవలసిందిగా కోరుతున్నాం



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి గౌ,, శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చూడుతున్న సందర్భంగా. ఈరోజు జిన్నారం మండలం సోలాక్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.భాస్కర్ రెడ్డి, నాయకులు క్రిష్ణ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి జగన్ రెడ్డి,అది మల్లేష్, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్,కుమ్మరి శ్రీనివాస్,రేషన్ డీలర్ దేవేందర్ గౌడ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంది రమేష్ గారు వివిధ ప్రాంతాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంట్లో తన కుటుంబ సభ్యులు ఏ బియ్యమైతే తింటున్నారో అలాంటి బియ్యాన్ని రాష్ట్ర ప్రజలందరికి కూడా అందించాలి అనే ఉద్దేశంతో అల్పదాయ వర్గాలకు నాణ్యమైన ఆహారము అందాలనే సంకల్పంతో ఈ సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు అని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల కాలంలోనే ఇంత గొప్ప ప్రజా ఉపయోగకర పథకాన్ని తీసుకువచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు గత ప్రభుత్వంలో కూడా రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ చేసినప్పటికీ నాణ్యత లేకపోవడం వల్ల వాటిని తినేవారు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇస్తున్నటువంటి సన్న బియ్యం ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. రోజువారీ ఆహార వినియోగానికి ఎంతో నాణ్యత కలిగిన సన్న బియ్యం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది అని బండి రమేష్ గారు వ్యాఖ్యానించారు. గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో పాలకులు సంపన్నవంతులుగా మారారని పజలు మాత్రం నిరుద్యోగంతో దారిద్ర్యంతో బాధపడ్డారని బండి రమేష్ గారు తెలియజేశారు.ఎ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి మాట్లాడుతు పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో 1982లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కిలో 1. 90 పైసలకు రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ ప్రారంభమైందని, తర్వాత ముఖ్యమంత్రులు మారుతూ ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఒక పథకాన్ని ప్రతి ఒక్కరు కొనసాగిస్తూ వచ్చారని తెలియజేశారు. ప్రస్తుతం మార్కెట్లో సన్న బియ్యం కొనాలి అంటే 60 రూపాయలు వెచ్చించవలసి ఉంది అని , ఈ పథకం ద్వారా రేషన్ కార్డు వినియోగదారులకు ఎంతో లబ్ధి చేకూరింది అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ఇప్పుడు సన్న బియ్యం ఇస్తుంది కూడా కాంగ్రెస్ పార్టీ అని , గత బి ఆర్ ఎస్ పాలనలో ఇచ్చిన దుడ్డు బియ్యం అన్నం కు, ఇప్పుడు రేవంత్ సర్కార్ లో ఇస్తున్నటువంటి సన్న బియ్యం అన్నానికి ఎంత వ్యత్యాసం ఉందో ,పాలనలో కూడా అంత వ్యత్యాసం ఉందని, ఇది నూటికి నూరు శాతం ప్రజా ప్రభుత్వము, ప్రజా పాలన అని, రేవంత్ రెడ్డి గారి హయాంలో అల్పాదాయ వర్గాల ప్రజలకు మంచి ఆహారం అందుతున్నందుకు నాగిరెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు భరత్ నగర్ కాలనీలోని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నాగిరెడ్డి గారి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ కూడా పాల్గొని రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రేవంత్ రెడ్డి గారి పాలనకు మద్దతుగా హర్షాతిరేకాలు తెలియజేశారు

పేదింటి కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసిన జిన్నారం కాంగ్రెస్ నాయకులు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రి దామోదర రాజనరసింహ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయకులు



**జిన్నారం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "సన్న బియ్యం" రేషన్ షాపు కేంద్రాన్ని ఈరోజు జిన్నారం గ్రామంలో ప్రారంభించారు ఈ సందర్భంగా పేదవాడికి కడుపునిండా మూడు పూటలు అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రశంసించారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిగారికి.జిల్లా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారు ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు లబ్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తుందని తెలిపారు అందులో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం 200 యూనిట్ల కరెంటు బిల్లు రైతు రుణమాఫీ ఇప్పుడు పేదింటి కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శంకరయ్య కోటేష్ యనగండ్ల నరేందర్ రేషన్ డీలర్ రాఘవేందర్ రెడ్డి పల్నాటి భాస్కర్ గోకర వెంకటేష్ పుట్టి భాస్కర్ ఎర్రవలి ప్రవీణ్ విష్ణుమూర్తి వడ్ల నరేష్ తోట సంజీవ మ్యాదరి ప్రవీణ్ బాల్ రెడ్డి నాగారం యాదగిరి కావలి చంద్రమోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీసీ రోడ్లకు భూమి పూజ...



**తెలుగు వెలుగు (ఏరుగట్ల మండలం):** నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రములో ఎన్నారై ఈజీఎస్ గ్రాంట్ క్రింద వచ్చిన 25 లక్షల సీసీ రోడ్లను టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండ్ల రాజారెడ్డి పూజ కార్యక్రమాలను నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ ఈజీఎస్ గ్రాంట్ క్రింద నిధులు మంజూరు అయిన వాటిని ఎక్కడైతే గ్రామంలో అవసరం ఉందో అక్కడ సీసీ రోడ్లు వేయడం జరుగుతాదని గత ఏడాది 20 లక్షల సీసీ రోడ్ల పనులు వస్తే పూర్తి చేసుకోవటం జరిగిందని ఇవ్వు కూడా త్వరలో పూర్తి చేసుకొని ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా వచ్చినా 8 లక్షల సీసీ రోడ్లను ఎస్సీ కాలనీలో ఎక్కడైతే సీసీ రోడ్లు లేవో అక్కడ వేయిస్తామని అన్నారు. కొన్ని రోజుల క్రితం కుల సంఘాలకు కూడా నిధులు వచ్చిన పనులు జరుగుతున్నాయి అన్ని సంఘాలకు నిధులు మరియు ఇంకా సీసీ రోడ్లు కావాలని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టి తీసుకు వెళ్ళగా ప్రతిపాదనలు పంపారని అవి కూడా త్వరలోనే మంజూరు అవుతాయని, అడుగగానే సీసీ రోడ్లకు, కుల సంఘాలకు నిధులు ఇప్పించిన నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణరావు మరియు బాల్కొండ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ముత్యాల సునీల్ కుమార్ కు ఏర్గట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమములో గడ్డం జీవన్, ఇందూరు పెద్ద సాయన్న, దండేవోయిన ఆశన్న, కూరాకుల బోరాన్న, బద్దం లింగా రెడ్డి, రొక్కెడ చిన్న సాయన్న, పన్నాల నర్సారెడ్డి, ఇబ్రహీంపట్నం చిన్న గంగాధర్, దండేవోయిన సాయన్న, దొబ్బల చిన్న లక్ష్మణ్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇంటింటికి సన్న బియ్యం



కానుకుంట గ్రామంలో సన్నబియ్యం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "సన్న బియ్యం" రేషన్ షాపు కేంద్రాన్ని ఈరోజు గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో ప్రారంభించారు ఈ సందర్భంగా పేదవాడికి కడుపునిండా మూడు పూటలు అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రశంసించారు.అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిగారికి ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజాత్ ఖాన్ మాజీ సర్పంచ్ బేకు నీలమ్మ, మాజీ అధ్యక్షులు జుర్రు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటీ బిక్షపతి, కుమ్మరి వెంకటేష్,కటికేపాష, జంగిటి మల్లేష్, పోతురాజు సుధాకర్,బేకు నర్సింగ్ రావు, రమేష్, నాగభూషణం, వీరేశం, సత్తయ్య రేషన్ షాపు డీలర్ గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి సన్న బియ్యం





గుమ్మడ మండలం బొంతపల్లి గ్రామం వీరభద్ర నగర్ కాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఇంటింటికి సన్న బియ్యం బొంతపల్లి గ్రామం వీరభద్ర నగర్ కాలనీలో సన్న బియ్యం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం రేషన్ షాపు కేంద్రాన్ని ఈరోజు గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లి గ్రామంలో ప్రారంభించారు ఈ సందర్భంగా పేదవాడికి కడుపునిండా మూడు పూటలు అన్నం పెట్టాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది అని ప్రశంసించారు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పౌరసరఫల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురభి నాగేందర్ గౌడ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి సద్ది విజయభాస్కర్ రెడ్డి ఆలేటి సంజీవరెడ్డి కావలి శంకర్ యాదవ్ చక్రపాణి ఆంజనేయులు వినోద్

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెడ్డి కృష్ణారెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమం



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఏప్రిల్ 01:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఉగాది కానుకగా పిట్లం మండల్ తిమ్మానగర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం కొనసాగింది పిట్లం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెడ్డి కృష్ణ రెడ్డి చేతుల మీదుగా తిమ్మానగర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం కొనసాగింది ఈ కార్యక్రమం లో జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వినయ్ కుమార్ నల్లాల ఎన్ ఎస్ యు ఐ జుక్కల్ ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి సొసైటీ చైర్మన్ సాయి రెడ్డి పిట్లం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్ తిమ్మానగర్ గ్రామ నాయకులు సాలె పండర, గోవింద్, రామాంజి,జీవన్ గౌడ్,సాయి కిరణ్, యోగేశ్వర్, గాండ్ల నవీన్, సోషల్ మీడియా కన్వినర్ సాయి కిరణ్ గోపాల్ రాథోడ్ మరియు తిమ్మానగర్ గ్రామస్తులు రేషన్ డీలర్ శ్రీరామ్ శ్రీనివాస్ గారు సన్న బియ్యం పంపిణి చేయడం జరిగింది

## పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి గౌ,, శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చూడుతున్న సందర్బంగా.ఈరోజు జిన్నారం మండలం కొడకంచి , పుట్టగూడా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ మరియు విలేజ్ ప్రెసిడెంట్ మక్తాల కృష్ణ గౌడ్ మద్దికుంట నాగరాజ్ మాజీ వార్డ్ మెంబర్ పాతూరు మల్లేష్ వీరేందర్ ఎం వెంకటేష్ సోలక్పల్లి వెంకటేష్ మచ్చుకూరి బిక్షపతి చిట్టబోయిన నరసింహ మచ్చుకూరి వెంకటేష్ మెండే నర్సింలు బుసగల వెంకటేష్ శౌల రవి బుసగళ్ళ కుమార్ గడ్డమీద సురేష్ రొయ్యపల్లి సత్యనారాయణ కాంచనపల్లి బాలేష్ బేగరి కిషన్ గ్రామస్తులు పాల్గొన్నారు









సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని నాయికోటి బస్తీ రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. నిరుపేదలకు సైతం సన్న బియ్యం అందించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హాజరైన స్థానిక తహసిల్దార్ రంగారావు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజులు పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ రద్దు చేయాలి





**గుమ్మడిదల:** నల్లవల్లి ప్యారా నగర్ డంప్ యార్డ్ వ్యతిరేకంగా గుమ్మడిదలలో 56 వరోజు గుమ్మడిదల మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్షలు చేరుకున్నాయి.రిలే నిరాహార దీక్షలో అనంతారం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. దీక్షకు మద్దతుగా అనంతరంముదిరాజ్ సంఘం ప్రతినిధులు 5000 రూపాయలు అందించారు.చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, శ్రీనివాస్ ,దోమడుగు బాల్ రెడ్డి, రైతు అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, దేవేందర్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి,జగ్గారెడ్డిబాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, చంద్రారెడ్డి,బిక్షపతి రెడ్డి, అయూబ్, జయపాల్ రెడ్డి, దీక్షలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పరికిబండ సాదయ్య తలారి యాదయ్య, తలారిభాస్కర్ జింక గోపాల్, జింకకిష్టయ్య, జింక ఈశ్వరయ్య, జింకమల్లయ్య, జింకనారాయణ, బొంతపల్లి వీర భద్రహమాలియూనియన్‌సభ్యులు,జేఏసీనాయకులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలకు గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం



**పటాన్చెరువు:** పటాన్చెరువు నియోజకవర్గ జిన్నారం మండల కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి రామాలయ కమిటీ అధ్యక్షులు భోజిరెడ్డి, సింహారెడ్డి, గ్రామపెద్దలు, ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నీలం నర్సింలు, దన్నారం బిక్షపతి, అమ్మవారి సదానంద రెడ్డి, చంద్రారెడ్డి, ఆంజనేయులు, సాయిశ్రీనాథ్, పాల్గొన్నారు.



**ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి గౌ,, ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీకారం చూడుతున్న సందర్భంగా ఈరోజు గడ్డపోతారు మున్సిపాలిటీ పరిధిలో వావిలాల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్న బియ్యం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ భాగ్యరెడ్డి పటేల్ ఆధ్వర్యంలోమాజీ వార్డ్ నెంబర్ శ్రీనివాస్ గౌడ్ మాజీ వార్డ్ నెంబర్ కరుణాకర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ విలేజ్ ప్రెసిడెంట్ భూమన వెంకటేష్ దొంతుల వెంకటేష్ పరిషత్ కృష్ణ బాగానే ముని అలాగే ఇతరులు పాల్గొన్నారు**

# రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మొకిలా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి సత్యం



**తెలుగు వెలుగు ఏప్రిల్ 1:** రాజీవ్ యువ వికాస పథకాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని మొకిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి సత్యం అన్నారు, మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం రాజీవ్ వికాస పథకం తీసుకోరావడం జరిగిందని అర్హులైన యువతి యువకులు ఈనెల 14 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు, ఈనెల 5 వరకే ఉండే అవకాశాన్ని ఈ నెల ఒక 14 వరకు పొడించడం జరిగిందని అన్నారు, యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం...



**తెలుగు వెలుగు (ఏరుగట్ల మండలం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి ఒక్కరూ సన్నబియ్యాన్ని తినాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈరోజు నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండల కేంద్రంలో గల రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. కార్యక్రమంలో జడ్పీటీసీ గుళ్ళే రాజేశ్వర్, సున్నపు అంజయ్య, ఎర్గట్ల మండల కాంగ్రెస్ వర్కింగ్ రెండ్ల రమేష్, రోక్కేడా సంజీవ్, దొబ్బల మహేష్, నాడ్పి పోశెట్టి, జూంగాలా గంగారాం నవీన్, మొగులసాబ్, మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనిల్ సహాయ సహకారలతో ఇలాంటి పథకాలు మరిన్ని తేవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్నారు.

## జ్వాలాముఖి మందిరము ద్వితీయ వార్షి కోత్సవము, జ్వాలాముఖి హూమ్ కార్యక్రమము



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 01:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామ పరిధిలోని ఎడ్లరెగడితాండలోశ్రీ రాంసింగ్ బాబా గాది ప్రతిష్ఠాపన సోమవారం రోజున సాయత్రం 08-00 గంటల సమయంలో నిర్వహించడం జరిగింది. మరియు మంగళవారం రోజునశ్రీ జ్వాలాముఖి హుమ్ కార్యక్రమము మధ్యాహ్నం 02-00 గలకు నిర్వహించడం జరిగింది. హెూమం కార్యక్రమంలో తాండ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మండలంలోని తాండ నాయక్, కార్బారి ప్రజాప్రతినిధులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి దర్శనము చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమము సంత్ శ్రీ జవహర్ సింగ్ మహారాజ్ సంత్ శ్రీ మంగళ్ చంద్ మహారాజ్ సమస్త గ్రామ పెద్దలు మరియు భక్తజన మండలి గ్రా? తడ్కల్ ఎడ్లరేగడి తాండ మం? కంగ్టి సంగారెడ్డి,జిల్లా వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

## దోమడుగు గ్రామంలో సన్నబియ్యం పంపిణీ



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజపాలనలో భాగంగా లిగౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో మరొక ముందడుగు అర్హులైన ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందాలనే ఒక విప్లాత్మకమైన నిర్ణయం 1-4-25 నుండి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన నిర్ణయం దోమడుగు గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ గోవర్దన్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి కుమ్మరి విజయ్ నరేందర్ మహేష్ వీరేష్ నర్సింహ రేషన్ డీలర్లు క్రిష్ణ, వీరారెడ్డి గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# మంత్రి పదవి రేసులోకి జానారెడ్డి !



మంత్రి పదవుల రేసులోకి జానారెడ్డి వచ్చారు. అయితే ఆయన కోసం కాదు. రంగారెడ్డి జిల్లా కోసం ఆయన లేఖ రాశారు. మంత్రి వర్గంలో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఆయన లేఖ రాశారు. నల్లగొండ జిల్లాకు చెందిన జానారెడ్డి.. రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కావాలని..హైకమాండ్ కు సిఫారసు చేయడం వెనుక అంతుబట్టని రాజకీయం ఉందని అనుకుంటున్నారు.రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి మాత్రమే గెలిచారు. ఆయన మంత్రి పదవి కోసం సీరియస్ గా ప్రయత్నిస్తున్నారు. కానీ రెడ్డి సామాజికవర్గంలో ఎక్కువ మంది ఆశావహులు ఉండటంతో ఆయన పేరు పరిశీలనలోకి రావడం లేదు. జానారెడ్డి ఇప్పుడు పవర్ ఫుల్ గా కనిపిస్తూండటంతో ఆయనను మల్ రెడ్డి సంప్రదించినట్లుగా తెలుస్తోంది. ఆయన కోసం జానారెడ్డి లేఖ సాయం చేశారని భావిస్తున్నారు.అదే సమయంలో మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అవకాశాలను కూడా దెబ్బకొట్టినట్లుగా ఉంటుందన్న అబిప్రాయం వినిపిస్తోంది. జానారెడ్డి మాటలు అర్థం కానట్లుగానే ఆయన రాజకీయం కూడా అర్థం కాదు. కానీ ఆ రాజకీయానికి లోతెక్కువ. అందుకే ఆయన తన ఇద్దరు కుమారులను ఎంపీ, ఎమ్మెల్యేలను చేశారు. తాను కూడా చక్రం తిప్పుతున్నారు.

# వివాదాస్పద నిత్యానంద స్వామి మృతి?



**హైదరాబాద్: ఏప్రిల్ 01:** వివాదాస్పద స్వామి నిత్యానంద రెండు రోజుల కిందట మృతి చెందారనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది. నిత్యానంద సోదరి కుమారుడు సుందరేశ్వరన్ పేరుతో ఓ వీడియా చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో జీవితాంతం హిందూ ధర్మం కోసమే నిత్యానంద పోరా టం చేశారని తెలిపారు. అయితే, ఇందులో నిజం ఎంత అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. ఆయన చివరిసారిగా మహాశివరాత్రి రోజున జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వీడియో అప్పట్లో వైరల్ అయింది. అయితే, సాంకేతిక లోపం కారణంగా ఆ ప్రసంగం మధ్యలో అక స్మాత్తుగా నిలిచిపోయింది. అప్పటి నుంచి ఎలాంటి సత్సంగలు నిర్వహించ లేదు. ఈ క్రమంలో ఆయన చనిపోయాడనే వార్త ఊహా గానాలకు ఆజ్యం పోసింది. ఆయన ఎలా చనిపోయి నట్టు పలు మీడియాల్లో కథనాలు వెలువడుతు న్నా.. కారణం ఏంటి? అనేది మాత్రం చెప్పడం లేదు. ఏప్రిల్ 1 కావడంతో ఫూల్స్‌ను చేయడానికి ఇలా పుకార్లు పుట్టించారా? అనే అనుమానం కూడా కలుగుతుంది.తరుచూ వివాదాలతో వార్తల్లో నిలిచిన నిత్యా నంద.. తనను తాను ఆధ్యాత్మిక గురువుగా చెప్పుకుంటూ అనేక చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారు.ఆయనపై లుక్‌ఔట్ నోటీ సులు జారీ కాగా.. కొన్నేళ్లు గా పరారీలో ఉన్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన అతడు.. ఈక్వెడార్ ఐలాండ్‌లో రిపబ్లిక్ ఆఫ్ కైలాస'ను స్థాపించి సంచలనం సృష్టించారు.

# దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది.. జగదీశ్వర్ గౌడ్





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం..ఈ పథకం ద్వారా తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు,2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ధి..ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రామిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని రేషన్ దుకాణం నందు పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ గారు..ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ గారు మాట్లాడుతూ..ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని గౌరవ సీఎం శ్రీ.రేవంత్ రెడ్డి గారు,గౌరవ మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని..రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని.రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు.నేడు ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు.రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం,ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,కుమార్,ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 02 ఏప్రిల్ 2025



# యూనివర్సిటీ భూములను అమ్మితే చూస్తూ ఊరుకోం

● ప్రకృతిని నాశనం చేసే హక్కు ఎవరిచ్చారు... ● యూనివర్సిటీ భూములను నమ్మకం ఆపకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి ప్రభుత్వానికి బిజెపి నేతల హెచ్చరిక... ● యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు, వన్యప్రాణులకు హాని కల్పించే ప్రభుత్వ చర్యలను బిజెపి పార్టీ నిలదీస్తుంది... రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస రెడ్డి ● ప్రజా పాలన అంటే ప్రభుత్వ భూములను అమ్మడమా.. హామీలు కొండంత అమలు చేయడంలో గోరంతబి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ● యూనివర్సిటి లో పనులు వెంటనే ఆపాలి ..లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేయాల్సి వస్తుంది: గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి(గున్నాల అనిల్ రెడ్డి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకునేందుకు ఈరోజు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు,బీజేవైయం నాయకులు , ప్రజా ప్రతినిధులు వారికి అండగా నిలబడి సంఘీభావం తెలిపేందుకు ఎక్కడ వస్తారో ఎక్కడ పనులు ఆపేస్తారో భూముల వేలం ఎక్కడ ఆగిపోతుందేమోనన్న భయంతో తో ఈరోజు అందరినీ హౌస్ అరెస్టులు ఎక్కడికక్కడ నిర్బంధించి ఎక్కడికి కదలనివ్వకుండా , ఏ పని చేసుకొనివ్వకుండా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని గోపనపల్లి లోని నివాసంలో నిర్బంధించడం జరిగింది, ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 1974 లో 2300 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీ ఏర్పాటుకు ఇవ్వడం జరిగిందని, తరవాతి ప్రభుత్వాలు కొంత భూములను ఐ.ఎస్.బి, ట్రిపుల్ ఐటీ, స్టేడియం, బస్ డిపో, జీహెచ్ఎంసీ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం ఇలా కొన్నిటికి కేటాయించడం జరిగిందని, ఆ తర్వాత 2000 లో ఒక స్పోర్ట్స్ సంస్థకు 400 ఎకరాలు కేటాయించగా వాటిని వారు వినియోగించుకొని పక్షంలో తిరిగి ప్రభుత్వం అధీనం చేసుకుంది ,ఎన్నో సార్లు యూనివర్సిటీ వారు రిజిస్టర్ చేసుకోవాలని చూసిన ప్రభుత్వం నుండి సరైన స్పందన లేక ఆగిపోయిందని, ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో ఇందిరా గాంధీ గారు కేటాయించిన భూములను యూనివర్సిటీ కి కనీస సమాచారం లేకుండా వేలం వేసేందుకు సిద్ధమై జేసీబీ లతో చెట్లు కొట్టి భూమి చదును చేసే కార్యక్రమం చేపట్టడం ఈ ప్రభుత్వ దివాలుకోరుతనానికి నిదర్శనం అని అన్నారు,ఈమధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం అని కొనియాడారు, ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను పార్టీ తరఫున అడుగుతున్నాము,రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది, ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలన్నారు, గచ్చిబౌలి,భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి,పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే, భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది,ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని అడుగుతున్నామన్నారు, ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది, ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది, రేవంత్ రెడ్డి కి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు, ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు,ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు. 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు, అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది, అక్కడ బుల్డోజర్లు చేస్తున్న కార్యక్రమాలు, అక్కడ ఉన్న వన్యప్రాణులు అరుస్తున్న విజువల్స్ మీకు కనిపిస్తలేదా, హైకోర్టులో ఇప్పటికే ఈ అంశంపైన పర్యావరణహితం కోసం ప్రజా ప్రయోజన వాజ్యం వేయడం జరిగిందని, అయితే ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల కన్నా ముందే అరాచకంగా వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరం అన్నారు, రాహుల్ గాంధీ గతంలో ముంబై ఆరాయి అడవులపైన జాతీయ స్థాయిలో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లో హస్దేయో అడవులను ఇతరులకు కేటాయించకుండా రాహుల్ గాంధీ మాట్లాడారు. హైదరాబాద్ భవిష్యత్తును, పిల్లల భవిష్యత్తును రాష్ట్ర ప్రభుత్వం పణంగా పెడుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు, ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా రాహుల్ గాంధీ ?, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల పైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న పిల్లలు ,పర్యావరణం, వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఫుట్‌బాల్ ఆడి మరీ అక్కడున్న భూముల పైన కన్ను వేసిండు. అందుకే పిల్లలు, పర్యావరణం, సెంట్రల్ యూనివర్సిటీ ఏమైనా సరే ఆ భూములు వదిలిపెట్టనని ఈ రోజు అరాచకంగా వ్యవహరిస్తున్నాడు, మా పార్టీ తరఫున సెంట్రల్ యూనివర్సిటీకి రావాలని అనేకమంది అడుగుతున్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయం చేస్తాడని మా పార్టీ తరఫున ఇప్పటిదాకా నేరుగా అక్కడికి పోలేదు, ఈ అంశాన్ని సరైన వేదికలపైన ఈ అంశాన్ని లేవనెత్తుతాము. ప్రజాక్షేత్రంలో కూడా రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం, ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగాలు ఉండవు అంటూ చెప్పింది రేవంత్ రెడ్డి కాదా.. మరిప్పుడు అవన్నీ ఏమయ్యాయి రేవంత్ రెడ్డి పిల్లలు ఇద్దరు యూనివర్సిటీ పిల్లలను అరెస్టు చేశారని, జైలుకి పంపించారని చెబుతున్నారు, వారికి అండగా ఉంటాము. వాళ్లకి న్యాయపరంగా అన్ని రకాల సహకారాలు అందిస్తాము. ఆ ఇద్దరు విద్యార్థుల ఆచూకీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టాలని డీజీపీని విజ్ఞప్తి చేస్తున్నాం, వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళ్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు, ఆడ పిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు? వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు ఎందుకు రావడం లేదో అర్థం కావట్లేదన్నారు, విద్యార్థులకు మా పార్టీ తరఫున భరోసా ఇచ్చాము. మా పార్టీ తరఫున మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి మా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి భూములు వేలం పనులు ఆపాలని మెమొరాండం ఇవ్వడం జరిగిందని,భూముల వేలం అడ్డుకుని తీరుతాం అన్నారు, జిల్లా నాయకులు నాయకులు బుచ్చిరెడ్డి, వరప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ , సీనియర్ నాయకులు సురేష్ మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి మొదలగువారు పాల్గొన్నారు.



## జ్వాలాముఖి ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 01:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామ ఎడ్లరేగడి తాండలో జ్వాలాముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు సెట్, మాజీ సర్పంచ్లు బలరాం, ప్రకాష్, సాయిలు,రాజేందర్, మాజీ ఎంపీటీసీ అంబాజీరావు, నాయకులు సాయ గౌడ్, సంగప్ప, రైల నాయక్, భీమ్ సింగ్, శంకర్, అంత్య నాయక్, బన్సీలాల్ ఉన్నారు.

## ప్రతిభావంతుల్ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 01:** నారాయణఖేడ్ కంగ్టి మండలం తడ్కల్ గ్రామ పరిధిలోని ఎడ్లరేగడితాండకు చెందిన హరి సింగ్ గారి కుమారుడు హుషార్ సింగ్ ఆర్మీ ఉద్యోగం సాధించినందున వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు, మాజీ సర్పంచ్లు బలరాం, ప్రకాష్, సాయిలు,రాజేందర్, మాజీ ఎంపీటీసీ అంబాజీరావు, నాయకులు సాయ గౌడ్, సంగప్ప, రాయిలా నాయక్, భీమ్ సింగ్, శంకర్, అంత్య నాయక్, బన్సీలాల్ తదితరులు ఉన్నారు.

## హెచ్‌సియులో విద్యార్థుల అరెస్టును ఖండించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హెచ్ సి యులో పర్యావరణానికి ఎంతో మేలు చేసే 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మడాన్నీ వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేస్తున్న పోరాటంలో వారిని అమానుష్యంగా అరెస్టు చేయడాన్ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎన్నో జీవరాసులు ,అరుదైన తాబేళ్ళు,జింకలు, నెమళ్ళు వంటి జంతు జాలానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తీవ్ర నష్టం చేకూరుతుందని భవిష్యత్ తరాలకు పర్యావరణము అందించాలని పేర్కొన్నారు. ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం పునరాలోచించుకోవాలని మాధవరం కృష్ణారావు సూచించారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును ఖండించండి!

● సిపిఎం శేర్లింగంపల్లి

### జోనల్ ఇంచార్జి శోభన్ డిమాండ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం కు వ్యతిరేకంగా ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు జేసీబీని అడ్డుకుంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనను విచ్ఛిన్నం చేసి అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య అని రెస్ట్ చేసిన విద్యార్థి సంఘం నాయకులను తక్షణమే విడుదల చేయాలని సిపిఎం శేర్లింగంపల్లి జోనల్ ఇన్చార్జి శోభన్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది. హైదరాబాద్ కేంద్రీయ



విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారునుంది. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితిలను గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి ప్రమాదమని న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది. కెసిఆర్ ను తరిపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది. ఇలాంటి నియంతృత్వ విధానాలను కొనసాగించిన కేసీఆర్ ను గద్దె దింపి కాంగ్రెస్ ను అధికార పీఠాన్ని ఎక్కిస్తే విద్యార్థులని చూడకుండా పోలీసులతో దుశ్చర్యాలను కొనసాగిస్తుంది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును పి డి యస్ యూ తీవ్రంగా ఖండిస్తుంది.



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.







## శ్రీ చేన్న బసవేశ్వర స్వామి వారిని సందర్శించుకున్నా ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఏప్రిల్ 01:** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్దా మండల పరిధిలోని మావినెల్లి గ్రామంలో సుప్రసిద్ధ పురాతన దేవాలయం శ్రీ చేన్న బసవేశ్వర స్వామి వారి ఆలయం లో ప్రతి ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ చేన్న బసవేశ్వర స్వామి వారి జాతర మహోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తరువాత శివానందశివచారి మహారాజ్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఆలయ అర్చకులు మరియు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే గారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, పండరినాథ్ పాటిల్,మాజీ ఎంపీటీసీలు, మావినెల్లి గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం: కార్పొరేటర్ రోజా దేవి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని సుమిత్రానగర్ జాతీయ రహదారి పైన చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం కార్యక్రమాన్ని సందర్శించి అక్కడికి వచ్చిన బాటసారులకు మజ్జిగ త్రాగు నీరును రోజా దేవి పంపిణీ చేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ చైతన్య నగర్ వినాయక యూత్ అసోసియేషన్ మజ్జిగ తాగునీరు కార్యక్రమం ప్రతి వేసవి కాలంలో ఏడవ సారి పెట్టడం జరిగిందనీ జాతీయ రహదారి పైన పోయే బాటసారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు చేసినందుకు చైతన్య నగర్ పెద్దలను అలాగే వినాయక యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రతి కాలనీలో మెయిన్ సెంటర్లలో పెట్టడానికి ముందుకు రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, చైతన్య నగర్ కమిటీ మెంబర్స్ సుమిత్ర నగర్ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**గొల్లపల్లి (తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపురం పీడీ గ్రామంలో మంగళవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణ లో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు బీసీ సెల్ అధ్యక్షులు కాశ గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాదె ఆంజనేయులు కాశ మల్లేష్ మస్కం ఆంజనేయులు నుల్గొండ రాజిరెడ్డి చిత్తారి మల్లేష్ షేక్ తలహా గాజుల ప్రభాకర్ పబ్బ రవి చెవులమద్ది లచ్చయ్య నేరెళ్ల ఆశయ్య ఆరెల్లి నర్సయ్య ఆరెల్లి లచ్చయ్య మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు షేక్ ఇమ్రాన్ నాంసాని మహేష్ దాసండ్ల మధు బరిగేల కమలాకర్ మహేష్ గాజుల మహేందర్ వెంగల్ దాస్ తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు



# పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఏప్రిల్ 01:** నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్దా మండల పరిధిలోని ఏనక్ పల్లి గ్రామంలోని రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిముందుగా గ్రామంలోని విఠలేశ్వర స్వామి వారి ఆలయనికి వెళ్ళి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నరు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3.10 కోట్ల మంది లబ్ధిదారూలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అలాగే 30 లక్షల కొత్త రేషన్ కార్డులను త్వరలోనే జారీ చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు గతపది సంవత్సరాల కాలం నుండి ఏఒక్కరికి కూడా ఒక కొత్త రేషన్ కార్డు అమలు చేయలేదు గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని మా ప్రభుత్వం కృషి చేస్తుందని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ప్రతి గ్రామంలోని రోడ్లు ఎంతో అధ్వానంగా తయారయ్యాయని కనీసం చిన్నచిన్న గుంతలను కూడా పూడ్చలేక రోడ్లను మొత్తం గుంతల మయంగా తయారు చేశారని ఎమ్మెల్యే అన్నారుకానీ నేను ఎమ్మెల్యే ఎన్నికల్లో మీ గ్రామానికి వచ్చినప్పుడు మీ గ్రామానికి తప్పకుండా రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చిన ప్రకారం మొట్టమొదటగా మీ గ్రామానికి రోడ్డు వేయాలని మొదటగా మీ రోడ్డును ప్రపోజల్ ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారుబిఆర్ఎస్ నాయకులుచేస్తున్నతప్పుడుఆరోపణలను మరియు దుష్ ప్రచారాలను చేసి ప్రజలను మభ్యపెట్టె ప్రయత్నం చేస్తున్నరూ










కానీ ప్రజలు వారు చెప్పే మాటలు వినే పరిస్థితుల్లో ఎవరు లేరని ప్రజలకు అర్థం అయ్యింది ఏది చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ మే చేస్తుందనీ ప్రజలకు తెలుసు అని ఎమ్మెల్యే అన్నారు.నిరుపేద కుటుంబలకు ఇందిరమ్మ ఇండ్లద్వారా 5 లక్షల రూపాయలను అందిస్తున్న సందర్భంలో ఈరోజు గ్రామంలోని ఒక నీరు పేద మహిళ ఇంటికి వెళ్లి వారి ఇంటి పరిస్థితినీ చూసి వారికి తప్పకు ండా ఇందిరమ్మ ఇండ్ల పథకం వారికి ఇళ్లు నీ ఇప్పిస్తాం అని ఎమ్మెల్యే అన్నారు అనంతరం గ్రామంలోని క్రైస్తవ సోదరులు కోరిక మేరకు గ్రామంలోని చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే గారు కేక్ కట్ చేశారు అనంతరం ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానించడం జరిగింది.ఎమ్మెల్యే గారితో పాటు మండల ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు మరియు ఏనక్ పల్లి గ్రామ ప్రజలు . పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హెచ్‌సీయూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి....

- ప్రభుత్వం ఆదాయం కోసం విధ్యార్థుల భవిష్యత్తు ఆగం చేయొద్దు...
- హెచ్సీయూ ప్రతిష్టను దెబ్బ తీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు...
- కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత అశ్వంత్ మండిపాటు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బి ఆర్ ఎస్ వి సీనియర్‌నేత వి. అశ్వంత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టేందుకు కుట్రలు పన్నుతుండటంపై మండిపడ్డారు. హెచ్ సీ యూ భూములను అమ్మాలని చూడటం అన్యాయమని ధ్వజమెత్తారు. వర్సిటీ భూములను అమ్మాలిఅనుకోవడం దుర్మార్గం అని, భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలి అన్నారు. యూనివర్సిటీ భూములను అక్రమంగాఅమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వనిర్ణయంతో హెచ్ సీ యూ యూనివర్సిటీ ప్రాంతంలో జీవవైవిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దాదాపు 400 ఎకరాలభూములను వేలం వేయాలని ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని,యూనివర్సిటీ పరిధిలోని పచ్చని చెట్లనునరికివేయడానికి ప్రభుత్వం పాల్పడటం కరెక్ట్ కాదన్నారు. ఆదివారం వర్సిటీ ప్రాగణంలోజేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని, అడ్డు వచ్చిన విద్యార్థులపైఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులతో ఆటలు ఆడోద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసుల ద్వారా భయ పెట్టాలనిచూస్తున్నారని అన్నారు. ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించాలనే కుట్రలు పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ పై కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ పై కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి సాక్షాత్తు బిసి ముద్దుబిడ్డ ఆయన ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత 11 సంవత్సరాల్లో బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తూ చట్టబద్ధత కల్పించడం తోపాటు కేంద్ర మంత్రులలో ఎక్కువమంది బీసీలకు స్థానం కల్పించడం, మన రాష్ట్రం నుండి బీసీ మోర్చా జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ లక్ష్మణ్ ని నియమించడం, బీసీ కమిషన్ మెంబర్గా గతంలో ఆచారికి స్థానం కల్పించడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి అన్నారు. బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న నరేంద్ర మోడీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన జై హింద్ గౌడ్ ను వెంటనే అరెస్టు చేయాలని, వివిధ ఛానలల్లో మోడీ గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని సైబర్ క్రైమ్ ద్వారా చట్టపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు శేరిలింగంపల్లి అసెంబ్లీలోని రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి,రామరాజు, మణిభూషణ్, నర్సింగ్ యాదవ్, శ్రీహరి యాదవ్, డి.నర్సింగరావు, కమలాకర్ రెడ్డి, నరసింహ చారి, గోపాల్ రావు, శంకర్, టప్పు రఘు, సాయి, వంశి రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, రెపన్ రాజు, జ్యోతి మ మత భాస్కర్ రెడ్డి, జయశ్రీ జిల్లా, వేణు రమేష్, మల్లికార్జున్ రెడ్డి, కర్ణాకర్, రామకృష్ణ పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ డెలివరీ చేసే ఉద్యోగులకు అండగా నిలిచిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నిత్యఅవసర వస్తువులను సకాలంలో ప్రజల అవసరానికి అందించే ప్రముఖ కంపెనీ బిలింక్ ఇట్ లో పనిచేస్తూ ఆన్ లైన్ డెలివరీ చూస్తున్నా 100 మంది డెలివరీ బాయ్స్ లలో కొందరిని రోజువారి ఇన్సెంటివ్ ను పెంచు మన్నందుకు, అవగాహన, సమాచార లోపం వల్ల ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి సుమారు 30 మంది డెలివరీ బాయ్స్ ను గత వారం కిందట కంపెనీలో నుంచి తొలగించారు. మళ్లీ పనిలోకి తీసుకోలేము అని దృఢంగా చెప్పడంతో వారం నుంచి రోజువారి వేత్తనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న డెలివరీ బాయ్స్ వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఆశ్రయించారు. దీంతో ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రముఖ కంపెనీ యొక్క యాజమాన్యాన్ని పిలింపించి ఇద్దరితో మాట్లాడి ఇరువురి మధ్య సయోధ్య కుదిరించారు. దూర ప్రాంతాల నుండి పొట్టచేత పట్టుకుని వచ్చినటువంటి గ్రామీణ యువతకు కంపెనీలో మళ్లీ అవకాశం కల్పించి, న్యాయం చేసి వారిని ఆదుకోవాలని యాజమాన్యానికి సూచనలు చేశారు. దీంతో తొలగించిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని సదరు యాజమాన్యం వారు రాజేశ్వరరావుకి హామీఇచ్చారు, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు చాలా ప్రమాదకరమని, క్రమం తప్పకుండా పనిచేసుకుంటూ యాజమాన్యంతో మంచిగా ఉండాలని డెలివరీ బాయ్స్ కు రాజేశ్వరరావు సూచించారు.

# పేదల అభ్యున్నతికి ముందుచూపు ఉన్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

- ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయినగర్ లోని ఒక రేషన్ షాపులో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సన్న బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. పేద ప్రజలు మార్కెట్లో సన్న బియ్యాన్ని కొనలేని పరిస్థితిని గమనించిన ప్రభుత్వం మహత్తరమైన ఆలోచన చేసి పేదలు కూడా సన్న బియ్యం ఎందుకు తినకూడదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముందుచూపు ఆలోచన రావడం ఎంతో అబ్బుతమైన కార్యక్రమమని అన్నారు. పేదల కోసం ముందు చూపు కలిగిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. ఏప్రిల్ 1వ తేదీ పేదలకు ఒక పండగ లాంటి దినం అని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డికి రేషన్ షాపు యజమాని వెంకటస్వామి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ దళిత నేత జెల్లా శివ,చింటు, మనోజ్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత కార్యకర్తలదే... : బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టే ఏ పథకమైన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త, నాయకుడి పై ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పార్టీకార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య మూసాపేట యాదవ బస్తీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా పని అనుకుంటే సాధించి చూపెడతారని అందుకు నిదర్శనం ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్నారు. దేశంలో ముందుగా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ పథకం ద్వారా లక్షల మంది పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు.గతంలో లావురకం బియ్యం లబ్ధిదారులు అమ్ముకునేవారని ప్రస్తుతం ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా అలాంటి పరిస్థితి ఏర్పడదన్నారు. అదేవిధంగా పేద, వెనుకబడిన యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా రూ.50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తారని ఇందులో 75 శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా యువతకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ పథకాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. మరియు అక్కడ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం...

●పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా కూకట్పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ లో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని బాలానగర్ ఏఎస్ఓ కళ్యాణ్ తో కలిసి పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిచడం జరిగినదని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుందని చెప్పారు. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందనీ ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని, పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియచేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంను రేవంత్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఉగాది పర్వదినం నుండి ప్రారంభించడం, ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టీ ఫైడ్ బియ్యం లో ఐరన్ ,విటమిన్ బీ12, మరియు ఫోలిక్ ఆసిడ్ లు ఉన్నవి అని, ఇవి స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు మరియు అందరికి ఆరోగ్యపరంగా మంచి పోషకాలు లభిస్తాయి అన్నారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తాం అని , రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం ప్రక్రియ అని, రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో తిరిగి ఇస్తే నాలుగు పేద కుటుంబాలకు అండగా నిలిచే వారు అవుతారు అని , రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడలని చైర్మన్ గాంధీ తెలియచేశారు.నాయకులు సంజీవ రెడ్డి,గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, ఎల్లం నాయుడు, చంద్రమోహన్ సాగర్, ఎర్రలక్ష్మయ్య,నర్సయ్య,లింగయ్య,తిరుపతి, నరేష్ మరియు కాలనీ వాసులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పదోన్నతి పొందిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్‌ను సన్మానించిన టిఎన్టియుసి

**గోదావరిఖని: ఏప్రిల్1:** గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డా" కిరణ్ రాజుకుమార్ కి కొత్తగూడెం కార్పొరేట్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా ఉన్నత పదవి వచ్చినా సందర్బంగా మంగళవారం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్, ఐఎన్టియుసి నాయకత్వంలో కిరణ్ రాజ్ కుమార్ ను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరారు.నిమ్మకాయల ఏడుకొండలు సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, నాయకులు సల్ల రవీందర్, గుండబోయిన ఓదెలు, చిటికెల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి









**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఏప్రిల్ 01:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల 4 వ వార్డు భూమయ్య కాలనీలో ఈరోజు టియుఫ్ ఐడీసీ నిధుల ద్వారా 40 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు గత నెలలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ చుట్టూ లింకు రోడ్డులను కలుపుతు ఖేడ్ పట్టణం చుట్టూ బైపాస్ రోడ్డును ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని ఉద్దేశంతో ఈ రోడ్డులోని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.మున్సిపల్ పట్టణంలో 20 కోట్ల నిధులతో ప్రతి ఒక్క కాలనీలో డ్రైనేజీ మురికి కాలువలు మరియు సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎమ్మెల్యే అన్నారు ముందు ముందు కూడా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే గత ప్రభుత్వం మరియు గత బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని పలు కాలనీల రోడ్లు అద్వానంగా తయారయ్యాయని కేవలం బిఆర్ఎస్ నాయకుల కాలనీలలో మరియు వారి ఇండ్ల ముందలనే రోడ్లు వేసుకున్నారు అన్నారు కానీ మా ప్రభుత్వం మరియు నేను పార్టీలకు అతీతంగా ఏ కాలనీలో సమస్యలు మరియు రోడ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో ముందుగా ఆ కాలనీలో డ్రైనేజీ కాలువలు మరియు రోడ్లను వేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు స్వయంగా నేనే నారాయణఖేడ్ పట్టణం లో ప్రతి గల్లి గల్లి తిరిగి ఎ కాలనీలో అయితే సమస్య ఉందో తెలుసుకొని ఎక్కడ ఏ సమస్య ఉందో తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు అనంతరం కాలనివసూలు ఎన్నో ఏండ్ల సమస్యను ఎప్పుడూ కూడా మా కలని రోడ్డుకు నోచుకోని మా కలలనీ మా సమస్యని పరిష్కరించి రోడ్డు ను మరియు డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే గారికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, నర్సింలు, హనుమాండ్లు, రాజేష్ చౌహాన్, కౌన్సిలర్లు, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, పండరిరెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తొట్టెల నిర్మాణానికి ఎంపిడివో నరేంద్ర రెడ్డి శంకుస్థాపన





**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో వేసవితో పాటు ఇతర కాలాల్లో పశువులకు త్రాగునీటి ఎద్దడి రాకుండా నీటి తొట్టెల నిర్మాణానికి పెదపూడి మండలం గొల్లల మామిడాడలో మాజీ ఎంపీపీ జుత్తిగ సూర్యకుమారి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పెదపూడి మండలం రాజుపాలెం, గండ్రేడు, పెద్దాడ, దోమాడలో పశువులు త్రాగేందుకు మంచినీటి తొట్టి కి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన వారిలో ఎంపీడీవో నరేంద్ర రెడ్డి,రావాడ నాగు ఉండగా ఏపీవో ఎం సత్యనారాయణ, పంచాయతీ ఈవో కృష్ణారెడ్డి, మద్దికపూడి దొర అబ్బాయి, కాకర్ల గోవిందు, సవరపు చిట్టిబాబు, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మేఘన్న అభయస్తం భరోసా మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి :**వనపర్తి జిల్లా కేంద్రంలో 4 వ వార్డులో మరణించిన పార్వతీ బాయ్ కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్థానిక ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది వడ్డే రాజు చంద్రశేఖర్ రెడ్డి శేఖర్ రెడ్డి నరేంద్ర కుమార్ లక్ష్మణ్ రాజీవ్ పి వెంకటస్వామి అందరు కలిసి మరణించిన పార్వతి బాయ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# కలెక్టర్‌కి ధన్యవాదాలు



**మంథని:** మంథని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో స్త్రీ వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడంతో, మంథని చుట్టు ప్రాంత గర్భిణీలకు ప్రతి నెల బేబి ఆరోగ్యం తల్లి ఆరోగ్యంకి సంబంధించి ఐరన్,కాల్షియం, అవసరాన్ని బట్టి వాడల్సింది ఉంటుంది. కాబట్టి గర్భిణీలకు ఇబ్బంది ఉందని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష డా.బి.సోని అనే స్త్రీ వైద్య నిపుణురాలినీ కాంట్రాక్టు ప్రాతిపదికన తీసుకోవడం జరిగింది.ఈ రోజు నుంచి మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో స్త్రీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి కావున మంథని ప్రజలు ఈ సేవలు వినియోగించుకోవాలి అని డా. శ్రీధర్, DCHS పెద్దపల్లి తెలియచేయడం జరిగింది.

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి: గౌడ సంఘం

**గోదావరిఖని: ఏప్రిల్1:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, హెూమాలు బుధవారం నుండి మూడు రోజులపాటు ప్రముఖ అచలాపురం వేద పండితులచే కార్యక్రమాలు చేపడుతున్నామని భక్తులు, కుల బాంధవులచే బోనాలు, కలశాలతో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు మంగళవారం గౌడ సంఘం, ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలు వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులకు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మెరుగు హనుమంతు గౌడ్, నాయకులు కోట రవి, సురేష్, యాదగిరి గౌడ్ బాలస్వామి గౌడ్, సురేందర్ గౌడ్, కోడూరు రవీందర్, శ్రీధర్, రవి, వంగ శ్రీనివాస్, మంద రమేష్, బిందె నాగభూషణం పాల్గొన్నారు.



# విలువలేకనే వైసిపి వీడి బిజెపిలో చేరామన్న ఎంపీపీ సుమ

**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** తాము బెదిరింపులకు లొంగిపోయి, డబ్బులకు అమ్ముడుపోయి బిజెపిలో చేరినట్లు చేస్తున్న ప్రచారం అవాస్తవమని తామంతా ఇష్టపూర్వకంగానే బిజెపిలో చేరామని బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ తెలిపారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ సుమ మాట్లాడుతూ వైసీపీలో తమకు తగిన విలువ ఇవ్వకపోవడం వలనే తాము బిజెపిలో చేరామని చెప్పారు. ఎంపిటిసి చిన్నం వీర్రాఘవరెడ్డి మాట్లాడుతూ తాము ఎంపీటీసీగా ఎన్నికై మూడున్నర ఏళ్ళు అయ్యిందని కూటమి అధికారమునకు వచ్చిన తర్వాతే తనకు ఎంపీటీసీగా గుర్తింపు లభించిందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కనీసం ఎమ్మెల్యేని కలిసేందుకు, ప్రజా సమస్యల పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని తెలిపారు. ఎంపీటీసీలు జంపా వెంకటలక్ష్మి, గొర్రెల భాగ్యలక్ష్మి, తొండాపు శాంతి శ్రీలక్ష్మి, కొర్ల చక్రరావు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ జ్యోతిర్మయి శేషు కుమారికి మద్దతుగా నిలిచిన మమ్మల్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంపీపీ రాజీనామా చేసి మమ్మల్ని మధ్యలో విడిచిపెట్టేచారని వివరించారు.దీంతో వైసీపీని వీడి బిజెపిలో చేరడం జరిగిందే తప్ప బెదిరింపులకు, డబ్బుకు లొంగికాదని తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల ఏప్రిల్ 1:** మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం ఇబ్రహీంపట్నం మం డల, మెట్ పల్లి పట్టణ,మెట్ పల్లి మండలా నికి చెందిన 2,547,500/- ఇరవై ఐదు లక్షల నలపై ఏడు వేళ ఐదు వందల రూ.లవిలువగల106 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారు లకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



బుధవారం,
02 ఏప్రిల్ 2025

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# రాష్ట్రంలోని బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్స్

**• పార్లమెంట్లో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలి**

**ఢిల్లీ, ఏప్రిల్ 1 :** రాష్ట్రంలోని బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలని, ఆమోదించిన బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని, దేశ వ్యాప్తంగా చేపట్టే జన గణనలో కుల గణన చేపట్టాలని బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో జక్కని సంజయ్ నేత అధ్యక్షతన జంతర్ మంతర్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమం లో హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. బీపీ మండల్ మనుమడు, ప్రొఫెసర్ సూరజ్ మండల్ మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశంలో బీసీలను అగ్రవర్ణ పాలకులు అన్ని రంగాలలో అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరూ అడగకముందే అగ్రవర్ణాలలోని పేదలకు మోదీ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లను కల్పించారని విమర్శించారు. ఓబీసీలకు జనాభా ప్రతిపాదికగా దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.




తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లులను కేంద్రప్రభుత్వం వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం దేశవ్యాప్త పోరాటాన్ని ముమ్మరం చేస్తామన్నారు. సీపీఐ(ఎంఎల్)లిబరేషన ఎంపీ రాజారాం సింగ్ మాట్లాడుతూ జక్కని సంజయ్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు, దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారికి తగిన ప్రాతినిధ్యం దగ్గాలంటే జనాభా లెక్కలు తేలాలని, బీసీల గణన తప్పకుండా జరగాలని, దానికోసం తమ పార్టీ పోరాటం చేస్తుందని, తాను పార్లమెంట్లోనూ ప్రస్తావిస్తానన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని, దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ బీసీ గణన కోసం తమ మద్దతు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జాతీయ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, వినోద్ పవార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన కోసం జరిగే పోరాటంలో తమ పాత్ర కచ్చితంగా ఉంటుందని ప్రకటించారు. సిపిఐ పార్టీ ఢిల్లీ కార్యదర్శిలు శంకర్ లాల్, కేహేర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అభివృద్ధి దేశ అభివృద్ధి అవుతుందని, దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే బీసీలు అభివృద్ధి చెందాలని బీసీల అభివృద్ధి కోసం హక్కులు కావాలని హక్కులు కావాలంటే లెక్కలు తేలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేషనల్ ఓబీసీ ఇంటలెక్షన్ ఫారం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ ,ఆల్ ఇండియా ఓబిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్, చాపర్తి కుమార్, డా. పరికీపండ్ల అశోక్, సతీష్ పటేల్, కొంగర నరహరి, రషీద్ ద్రవిడ తదితర వందలాదిమంది అభిమానులు పాల్గొన్నారు.

# నీరు అందక పంట పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది

**• పంటలు కోతకు వచ్చేచివరి దశల్లో ఉన్నాయి. రైతుల పంటలను కాపాడండి.... సాగునీటిని అందించండి...**

**• బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి...**



**కరీంనగర్ రూరల్,ఏప్రిల్01:** కరీంనగర్ రూరల్ గ్రామాల్లో, కొత్తపల్లి లో సాగునీరు లేక కోతకు వచ్చిన పంటలు కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ప్రభుత్వం వెంటనే చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించడానికి చర్యలు చేపట్టి, రైతుల పంటలను కాపాడాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్ రూరల్ మండలం, కొత్త పల్లి లో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ఉన్న డి 93 కాలువ ద్వారా నీరు అందక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇట్టి కాలువ ద్వారా ప్రధానంగా చివరి ఆయకట్టు గ్రామాల వరకు పొలాలకు నీరు అందక వందల ఎకరాలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. నీళ్లు లేక పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డి 93 కాలువకు అందవలసిన నీరు అందని కారణంగా, కాలువ మీద ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు, నీరు అందక నష్టాల పాలవుతున్నారని, ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలోని పంట పొలాలు ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డి 93 కాలువ కు సాగు నీటిని విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త పల్లి మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు శేఖర్, లక్ష్మారెడ్డి నరసింహారెడ్డి, హరిప్రసాద్, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంపత్, బోనాల మోహన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిట్కూరు శ్రీనివాస్, వేముల చంద్రశేఖర్, రవి ప్రసాద్ ల తో పాటురైతులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోండి

**• ప్రజా పంపిణీలో సన్న బియ్యంను ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆర్డీవో కృష్ణవేణి**





**బయ్యారం,ఏప్రిల్ 1:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలకు సన్నం బియ్యం పథకాన్ని రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వచౌక దుకాణం లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేదలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రతి రేషన్ కార్డుదారుల ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులకు కూడా పంపిణీ చేస్తామన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు కొత్త రేషన్ కార్డులు గత పది సంవత్సరాల నుండి గాలికి వదిలేశారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఆర్డిఓ కృష్ణవేణి పాల్గొని మాట్లడుతు మండలంలో 14,537 మంది లబ్ధిదారులు ఉండగా వారికి 2,68,862 కేజీల సన్న బియ్యం పౌరసరఫరాల శాఖ ద్వారా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బి. విజయ,పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, మండలంలోని చౌక దుకాణాల డీలర్లు,రేషన్ లబ్ధిదారులు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖానాపూర్ ఏప్రిల్ 01 :** ఖానాపురం గ్రామంలోని డీలర్ షాప్ నెంబర్ 2 నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజ రేణుక మరియు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలగందుల రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల ప్రసాద రావు మాజీ ఎంపీటీసీ దేవినేని జ్యోతి వేణుగోపాలరావు మండల గిద్ద వార్ చిన్నమొని స్వామి రేషన్ షాప్ డీలర్ ఎడ్ల సునీత మోహన్ రెడ్డి మరియు లబ్ధిదారులందరు పాల్గొన్నారు



# శాతవాహన వర్శిటీకి 'లా కాలేజీ'ని మంజూరు చేయండి...

**• కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్‌కు బండి సంజయ్ వినతి**

**• వర్శిటీ వీసీ,మాజీ మేయర్ లతో కలిసి అరగంటకుపైగా న్యాయశాఖ మంత్రితో భేటీ • సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి... • వచ్చే విద్యా సంవత్సరం నుండే కోర్సులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం**



**కరీంనగర్ ,ఏప్రిల్01:** కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కోరారు. శాతవాహన వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావులతో కలిసి బండి సంజయ్ ఈరోజు మధ్యాహ్నం ఢిల్లీలో కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో అరగంటకుపైగా కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. శాతవాహన వర్శిటీ పరిధిలో వచ్చే విద్యా సంవత్సరానికిగాను 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి గతంలో విజప్తి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వర్చువల్ ద్వారా తనిఖీ నిర్వహించిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వివరణలతో కూడిన నివేదిక కోరిందని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపామని తెలిపారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మూడేళ్ల లా కోర్సుకు అనుమతి ఇవ్వాలని విజప్తి చేశారు. బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అందుకు అనుగుణంగా శాతవాహన వర్శిటీకి అనుబంధంగా సాధ్యమైనంత తొందర్లో లా కాలేజీకి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అట్లాగే రాబోయే విద్యా సంవత్సరం(2025-26) నుండే లా కాలేజీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు.

# నిధులు మంజూరు చేసిన కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు

**గంగాధర, ఏప్రిల్ 1:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మండలంలోకరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ సహకారంతో గంగాధర మండలం కొండన్న పల్లి గ్రామంలో ఈరోజు 15 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.కొండన్న పల్లి -న్యాల కొండపల్లి గ్రామంలో ఇప్పటివరకు సిసి రోడ్ల నిర్మాణం,ఐమాక్స్ లైట్లు ఏర్పాటు కోసం 30 లక్షల నిధులు మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కి కొండన్నపల్లి గ్రామం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.



# హెచ్‌సీయూ విద్యార్థులు, నాయకులపై పోలీసు నిర్బంధాన్ని ఆపాలి

**• 24వ, ఐతపు మంగపతి రావు వర్ధంతి సందర్భంగా ధ్వజమెత్తిన సిపిఎం**

**గార్ల, ఏప్రిల్ 1 :** హైదరాబాదు లో హెచ్ సియూ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా సోమవారం సిపిఎం నాయకులను పోలీసు లు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషను లో నిర్బందించారని గార్ల మండల సిపిఎం నేతలు మండిపడ్డారు. కార్మికపక్షపాతి ఐతపు మంగ పతి రావు 24వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ హెచ్ సి యు యూనివర్సిటీ భూ వివాదాలను అరకట్టేందుకు నిర్వహించిన ధర్నాకు బయలుదేరి, అరెస్టయిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రశ్నిస్తున్న వారిని అక్రమంగా అరెస్టు లు చేయడం అప్రజాస్వామికం అన్నారు. విశ్వవిద్యాలయాలు,విద్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు



తీసుకుని అమ్మకానికి పెట్టిందని, విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూని వర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని, ఆదివారం పెద్ద ఎత్తున పోలీసులు యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించి, ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాం పస్ స్థలంలో కూడా చదును చేయగా, ఇదేంటని ప్రశ్ని ంచిన అమ్మాయిలతో సహా 60 మంది విద్యార్థులను అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు మాదాపూర్, రాయ్‌దుర్గ్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల ల్లో నిర్బంధిం చారని, పోలీసుల దాడిలో విద్యార్థులకు తీవ్రమైన గాయాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటి ంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నా మని, భూమి అమ్మకం ప్రయత్నాలను మానుకొని, విద్యార్థుల మీద పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించి విద్యార్థులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మండల కార్యదర్శి ఆలవాలి సత్యవతి, వంగూరి వెంకటేశ్వర్లు, అంబటి వీరాస్వామి ,ఎస్ కె.మౌలానా,సంగు నాగరాజు తదితరులు ఉన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం,
02 ఏప్రిల్ 2025


# బందీల నుండి విముక్తి పొందిన దొడ్డు బియ్యం?

- ఉరకలేస్తూ కడుపులోకి వెళ్తున్న సన్న బియ్యం
- పేదల కోసం సన్నబియ్యాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- సన్న బియ్యం పథకాన్ని మండలాలలో ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 1:** నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటుచేసిన రేషన్ బియ్యం కార్యక్రమం. ఇప్పటివరకు రేషన్ బియ్యం లావుగా ఉండటంతో ఎవరు తినలేక పేదవాడి చేతిలో నుండి ధనవంతుడు చేతిలోకి వెళ్ళటం మొదలైంది?. పేరు పేదలది, పెత్తనం ధనవంతులది?. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం నిరుపేదల ఆకలి తీర్చాలని నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరుపేదల హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ షాపులో సన్నబియ్యాన్ని అమలు చేసేందుకు 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఏప్రిల్ ఒకటో తేదీ నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రేషన్ షాపులో ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం లోగల చిన్న వంగర గ్రామ పంచాయతీ లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను ప్రజలకు అందించేందుకు తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది.. రైతుల కష్టానికి సరైన గౌరవం కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నా వంతు కృషి చేస్తాను.. పాలకుర్తి మండలంలోని శాతపురం, రాయపర్తి మండల కేంద్రంలో అన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు కావాల్సిందిగా అధికారులను ఆదేశిస్తున్నాను. బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు సహించేది లేదు అని అన్నారు. ప్రజలే ఈ పథకం పక్కదారి పట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజల పైనే ఉన్నదని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికున్న సమస్యలు పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి





**హనుమకొండ, ఏప్రిల్ 1 :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్లతో పాటు హన్మకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా హన్మకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట్ హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, ఇన్స్‌స్పెక్టర్లు సతీష్, సత్యనారయణ,రవికుమార్, సీతారెడ్డి, సువర్ణతో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.

# వంద పడకల ఆసుపత్రి తొర్రూరు కేంద్రాల్లోనే నిర్మించాలి..

- పాలకుర్తి ఎమ్మెల్యేకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం వామపక్ష పార్టీల నాయకులు అందజేశారు



**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 1:** తొర్రూరు ప్రజలకు అందుబాటులో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని, వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూర్ ప్రాంత సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ ప్రాంత సమస్యలన్నీటిని పరిష్కరించాలని కోరుతూ, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం మంగళవారం అందజేశారు. తొర్రూరు ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూసిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ ప్రసంగిస్తూ తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజి లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి





**చిట్యాల, ఏప్రిల్.1 :** చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలోని రేషన్ షాప్ నెంబర్ : 1 మరియు రేషన్ షాప్ నెంబర్ 2 లో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఉచిత సన్న రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అనంతరం గ్రామ ప్రజలతో కలిసి ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మరియు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. గారి చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తొట్ల రాజయ్య , కుమ్మరి పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు తానేష్ , కనకనాల శంకర్ , కంచర్ల రాములు , పాలడుగుల రఘుపతి , ఎలావెణ శివకుమార్ , కట్టెకొల్ల మల్లేష్ , చెలుపురి రాజయ్య , జంగ మల్లేష్ , నగునూరి వెంకటేష్ , జంబుల నరసయ్య , రాయరాకుల రమేష్ అందుగుల రాజు , జంగా కుమార్ , కంచర్ల ప్రభాకర్ , మొగిలి , గడ్డి రాములు , శ్యామల శ్రీనివాస్ , రాజు , కుమార్‌లు పాల్గొన్నారు.

# చాత్తాద శ్రీవైష్ణవులకు దక్కిన గౌరవం

- ఎన్‌హెచ్ఆర్‌సి గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తిరునగరి లావణ్య నియామకం



**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 1:** చాత్తాద శ్రీవైష్ణవులు అన్ని రంగాలలో ముందు ఉంటారని నిరూపించారు తిరునగరి లావణ్య. జీడిమెట్లకు చెందిన తిరునగరి లావణ్య ఎన్ హెచ్ ఆర్ సి గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజర్ సెక్రెటరీగా నియామకమైనారునియామకం పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య జీడిమెట్ల (హైదరాబాద్): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) గ్రేటర్ హైదరాబాద్ ప్రచార కార్యదర్శిగా జీడిమెట్ల కు చెందిన తిరునగరి లావణ్యను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక పత్రం అందించినట్లు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాల్మీకి శోభారాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, అధికార ప్రతినిధి ఎస్ వి సురేష్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో ముందుకు పోతున్న జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మురళి, పాక శ్రీనివాస్, గ్రేటర్ నాయకులు శోభారాణి, రామ్మూర్తి, ఎస్వీ సురేష్ రెడ్డి,ఈశ్వరరావు,అర్జున్ సింగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవిని నిజాయితీగా నిర్వహిస్తానని ఆమె స్పష్టం చేశారు.



## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన అశోకనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖానాపూర్, ఏప్రిల్ 01 :** అశోక్ నగర్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు డిఆర్ సేల్స్ డిపోడీలర్ పులుసం ఇందిర రేషన్ షాప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ జాడి అచ్యుత్ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా మాజీ వార్డ్ నెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునేందర్ బీసీ సెల్ అధ్యక్షులు కదురు సారయ్య ఎస్సి సెల్ అధ్యక్షులు జాడీ వెంకటేష బుర్ర మురళి బుడిగే కొమరయ్య గట్టి రవి ఈ రూపా వీరస్వామి వేంపల్లి సాయి కదురు సమ్మయ్య జోగ దేవి వేంపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## అగ్నివీరు ఎంపికైన... ముకేశ్

- ఒక పక్క తండ్రి మరణం..
- మరోపక్క... ఉద్యోగంకు...



**ఖానాపూర్ ఏప్రిల్ 01 :** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన కుదురుపాక ముకేశ్ ఆర్మీ జనరల్ గా ఉద్యోగం సాధించాడు. తను ఉద్యోగం సాధించడానికి సంతోష పడేలోపే కన్నా తండ్రి చనిపోయారు.అది తెలిసి ముకేశ్ బాధలో మునిగిపోయారు. ఉద్యోగం వచ్చినందుకు సంతోషపడ లో తండ్రి మరణించినందుకు బాధపడలో దుఃఖం లో మునిగిపోయారు.

## సన్న బియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయం

**- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్**



**హనుమకొండ, మార్చి 1:** దేశంలో ఎక్కడ లేని విధంగా నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తెల్ల కార్డు ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందించి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, ఇది చారిత్రాత్మక నిర్ణయం అని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసనూరి మనోహర్ ఒక ప్రకటనలో అన్నారు. మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ని, పలు డివిజన్ రేషన్ షాపులలో సన్న బియ్యం పథకం ప్రారంభించి, బడుగు, బలహీన వర్గాలకు భరోసా అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్నిదని పసునూరి మనోహర్ పేర్కొన్నారు.

## మధురానగర్ గ్రామ తాపీ మేస్త్రి, సెంట్రింగ్ కార్మిక సంఘం

**గంగాధర, ఏప్రిల్ 1 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామ తాపీమేస్త్రి , సెంట్రింగ్ కార్మిక సంఘం గంగాధర పోలీస్ స్టేషన్ కు సంవత్సరానికి ఒక మేస్త్రీ మరియు ఒక లేబర్ ను ఇచ్చి ఉచితంగాపనిచేయించడానికి నిర్ణయించింది.ఇట్టి పత్రాన్ని సంఘ సభ్యులు అందరూ ఎస్సై జి. వంశీకృష్ణ కు శాలువా కప్పి అందజేశారు. ఈ తరుణంలో గంగాధర ఎస్సై జి వంశీకృష్ణ మాట్లాడుతూ "మాకు ఫ్రీగా కావాలి అనే ఈరోజుల్లో" మీము ఉచితంగా పనిచేస్తాము అని ముందుకు వచ్చినందుకు ప్రభుత్వం గర్వపడేలా మధురానగర్ మేస్త్రీలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రశాంలు తెలియజేసారు.



# సంక్షేమం పేరుతో.. దివాళా తీయిస్తే ఎలా !

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిషంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్



ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయట పడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

# కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు

- దేశాన్ని అగాధంలోకి నెడుతున్న విధానాలు
- కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం, విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన పక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు.జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో వడ గాడ్పులు!

## ఈ రెండు నెలలు అత్యధిక ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** దేశంలో ఈసారి ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాలు మినహా చాలా చోట్ల సాధారణ స్థాయి కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎక్కువ రోజులపాటు– వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ సారి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు– పలు రాష్ట్రాల్లో సాధారణ స్థాయికి మించి 2 నుంచి 4 రోజులపాటు– తీవ్రమైన వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నదని స్పష్టం చేసింది.మంగళవారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గుతాయని ఐఎండీ తెలిపింది. శనివారం ఉత్తరాంధ్రలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ప్రస్తుత వేసవిలో ఏప్రిల్–జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం ఐఎండీ అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో క్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ తెలిపింది. రాబోయే మూడు నెలలపాటు– అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయని తెలిపింది. మామూలుగానే ఏప్రిల్, నెలల్లో వడగాలులు నమోదవుతుంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని




ఐఎండి తెలిపింది.ఎపిలో దాదాపు అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని ప్రకటించింది. సోమవారం నంద్యాల జిల్లా గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వేడి, ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించనుంది.

# నేటి నుంచి మధురైలె సిపిఎం మహాసభలు

- వేలాదిగా తరలి వెళ్లిన ఎర్రదండు సభ్యులు





**చెన్నై,ఏప్రిల్1:** సిపిఎం 24వ అఖిల భారత మహాసభ బుధవారం తమిళనాడులోని మధురైలో ప్రారంభం కానుంది. అంతకుముందే తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరిని అమరవీరుల స్మారక జాతాలు మంగళవారం మదురైకు చేరుకున్నాయి. అందులో భాగంగానే జాతాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కామ్రేడ్ సింగరవేలర్ స్మారక జాతా చెన్నై నుండి మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగుతోంది. సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె బాలభారతి జాతాకు నాయకత్వం వహిస్తున్నారు. దీనిలో వందలాది మంది కామ్రేడ్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ జాతా ప్రారంభం సందర్భంగా చెన్నై శివార్లలోని తాంబరంలో బహిరంగ సభ జరిగింది. విద్యార్థి అమరవీరులు సోము, సెంబు త్యాగాలను గౌరవించే జాతా తూత్తుకుడి నుండి మధురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పి సంపత్ ఈ జాతాకు నాయకత్వం వహించారు. విద్యార్థి సంఘం నేతలు, పార్టీ నాయకుల సమక్షంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కెజి భాస్కరన్‌కు జ్యోతిని అందజేశారు. సేలం జైలు అమరవీరుల స్మారక జాతా సేలం సెంట్రల్ జైలు నుండి ప్రారంభమైంది. 1946లో ఉరితీయబడిన నలుగురు యువ వస్త్ర మిల్లు కార్మికుల జ్ఞాపకార్థం కోయంబత్తూరులోని చిన్నియం పలయం అమరవీరుల జాతా మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగింది. మాజీ ఎంపి పిఆర్ నటరాజన్ జ్యోతిని అందజేసిన కార్యక్రమంలో వందలాది మంది కామ్రేడ్స్ పాల్గొన్నారు. కోయంబత్తూరు జిల్లా కమిటీ కార్యదర్శి సి పద్మనాభన్, ఇతర నాయకులు హాజరయ్యారు. తిరువయారు యూనియన్ కందియూర్‌లోని వెన్మణి అమరవీరుల స్మారక జాతాకు యూనియన్ కార్యదర్శి ఎ రాజు నాయకత్వం వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చిన్నైతో పాటు పాండియన్ పాల్గొన్నారు.

# తిరుపతి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

## - హనుమంత వాహనంపై విహరించిన స్వామివారు



**తిరుపతి,ఏప్రిల్1:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు– ప్రాచీన వాఙ్మయం నుండి తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో హనుమద్వాహన సేవను సిరియ తిరువడిగా కీర్తిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, కొబ్బరినీళ్లు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రోహిత్ బ్యాటర్‌గా రాణించాలి

**● ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్**

ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ తొలి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజయం పొందిన తర్వాత ఆదివారం సొంతగడ్డ ముంబైపై తొలి మ్యాచ్ ఆడిన ముంబై.. కోల్ కతా నైట్ రైడర్స్ పై ఎనిమిది వికెట్లతో ఘన విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో పది నుంచి ఆరో స్థానానికి ఎగబాకింది. ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ (63 నాటౌట్), అరంగేట్ర బౌలర్ అశ్వనీ కుమార్ (4 వికెట్లు)తో సత్తా చాటి టాప్ ఫర్మార్లుగా నిలిచారు. దీంతో 116 పరుగులకు ఆలౌటైన కేకేఆర.. కేవలం 117 పరుగుల టార్గెన్ ను ముంబై ముందుంచింది. అయితే ఈజీ టార్గెట్ ను ఛేజ్ చేయడంలో ముంబై బ్యాటర్ రోహిత్ శర్మ చెలరేగుతాడనకుంటే దాదాపు బంతికో పరుగు చొప్పున చేసి 13 పరుగులకే ఆలౌటయ్యాడు. ఈ సీజన్ లో మూడు మ్యాచ్ లాడిన హిట్ మ్యాన్ 0, 8, 13 పరుగులతో ఓవరాల్ గా 21 పరుగులే సాధించాడు. దీంతో అతని మీద విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ .. రోహిత్ శర్మ వైఫల్యాలపై ఘాటుగా స్పందించాడు. అక్కడ రోహిత్ ప్లేస్ లో ఎవరైనా ఉన్నట్లయితే ఆ ఆటగాడిని తప్పించేవారని పేర్కొన్నాడు. గత సీజన్ నుంచి ముంబై టీమ్ లో కేవలం బ్యాటర్ గా మాత్రమే రోహిత్ ఆడుతున్నాడు. కెప్టెన్ గా హార్దిక్ పాండ్యాకు పగ్గాలను టీమ్ మేనేజ్మెంట్ అప్పగించింది. ఇక ఈ సీజన్ లో రోహిత్ దాదాపు గా ఇంపాక్ట్ సబ్ గా బరిలోకి దిగుతున్నాడు. దీంతో బ్యాటర్ గా కనీస ప్రదర్శన చేయడం రోహిత్ విధి అని వాన్ చెబుతున్నాడు. సీనియర్ రోహిత్ ఇచ్చే ఆరంభాలతోనే జట్టు పుంజుకుంటుందని పేర్కొన్నాడు. తను ఇంపాక్ట్ సబ్ గా బరిలోకి దిగుతుండటంతో కనీసం తన సారథ్య సలహాలను కూడా జట్టు అవసరం పడటం లేదని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇండియన్ వన్డే, టెస్టు జట్టు కెప్టెన్ గా రోహిత్ శర్మ వ్యవహరిస్తున్నాడు. అతని సారథ్యంలో గత కొంతకాలంగా అద్భుతంగా ఆడుతోంది. మరపురాని విజయాలను తన సొంతం చేసుకుంది గతేడాది టీ20 ప్రపంచకప్, ఈ ఏడాది ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలను భారత్ నెగ్గింది. ఇవి కూడా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా సాధించింది. ప్రస్తుతం క్రికెట్లో రోహిత్ ని మించి అత్యుత్తమ సారథి లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి రోహిత్ ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించడం ముంబై చేస్తున్న పొరపాటని వాన్ అభిప్రాయ పడ్డాడు. జట్టుకు ఐదుసార్లు కప్పును అందించిన అతని సేవలను వినియోగించుకోవాలని సూచించాడు. ఇక 2020 నుంచి ముంబై కప్పు కొట్టలేదు. గతేడాది పాండ్యా సారథ్యంలో టోర్నీలోనే అత్యధమంగా పదో స్థానంలో ముంబై నిలిచింది. ఈ నేపథ్యంలో టీమ్ మేనేజ్మెంట్ మరోసారి దీనిపై ఆలోచన చేయాలని సూచించాడు. ఇక ఈ సీజన్ లో మూడు మ్యాచ్ లు ఆడిన ముంబై.. రెండింటిలో ఓడిపోయి, ఒక్కదాంట్లోనే గెలిచింది.

# ఆర్సీబీ టాప్ ప్లేస్ కొన్నాళ్లే..

**● భారత మాజీ విధ్వంసక ఓపెనర్ సెహ్వాగ్**



ఈ సీజన్ లో మూడుసార్లు ఫైనలిస్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు హవా నడుస్తోంది. వంద శాతం సక్సెస్ రేట్ తో విజయాలు సాధించింది. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్ ల్లోనూ గెలిచింది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రెండో మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ పై అలవోక విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో టాప్ లో నిలిచింది. అయితే తాజాగా ఆర్సీబీని ట్రోల్ చేస్తూ, భారత మాజీ విధ్వంసక ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కామెంట్లు చేశాడు. ఆర్సీబీ ఒక పేద జట్టని, కొంతకాలంగా టాప్ ప్లేస్ ను ఎంజాయ్ చేస్తోందని, అది ఎంత కాలం ఉంటుందో తెలియదని, అప్పటివరకు అస్వాదించమన్నట్లుగా పేర్కొన్నాడు. ఐపీఎల్ ప్రారంభమైన 17 సీజన్ల నుంచి ఆర్సీబీ ఆడుతోంది. అయితే ఇప్పటవరకు ఒక్కసారి కూడా కప్పు కొట్టలేదు. మూడుసార్లు ఫైనల్ కు వెళ్లినా, డెక్కన్ ఛార్జర్స్ (ఇప్పుడు మనుగడలో లేదు), చెన్నై, సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో కప్పులేని పేద జట్టు అని సెహ్వాగ్ ట్రోల్ చేశాడు. ఇక ఐపీఎల్లో ఆడుతున్న పది జట్లలో ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ కప్పు సాధించలేదు. ఇక 2022 నుంచి ఆడుతున్న లక్నో సూపర్ జెయింట్స్ ఖాతాలో కప్పు లేదు. ఆ జట్టు కనీసం ఫైనల్ కూడా చేరలేదు. ఈ నేపథ్యంలో ఈ నాలుగు జట్లు కప్పు లేని పేద జట్లని సెహ్వాగ్ చమత్కరించాడు. ఐపీఎల్ లోని అన్ని జట్లు చాలా రిచ్ అని, ఏడాది, ఐదారు వందల కోట్లను సంపాదిస్తాయని పేర్కొన్నాడు. మరోవైపు ఆర్సీబీని పేద జట్టు అని ట్రోల్ చేసిన సెహ్వాగ్ ను కొంతమంది ఆర్సీబీ అభిమానులు కూడా ట్రోల్ చేస్తున్నారు. ఐపీఎల్ ఆడిన ఆటగాళ్లలో సెహ్వాగ్ ప్రాతినిథ్యం వహించిన జట్లు టైటిల్ గెలవలని, ఈ రకంగా చూస్తే సెహ్వాగ్ కూడా పేదోడేనని పలువురు ట్రోల్ చేస్తున్నారు. ఐపీఎల్ ఆరంభంలో సొంత నగరానికి చెందిన ఢిల్లీ డేర్ డేవిల్స్ కు ఆడిన సెహ్వాగ్, ఆ తర్వాత పంజాబ్ కింగ్స్ కు ఆడాడు. ఆ తర్వాత కొంతకాలనికి రిటైర్ అయ్యాడు. ఈ రెండు జట్లు కూడా ఐపీఎల్ టైటిల్ సాధించలేదని గుర్తు చేస్తున్నాడు. ఇక ఈసారి ఐపీఎల్ ఆసక్తికరంగా సాగుతోంది. లీగ్ లో ఒక పంజాబ్ మినహా మెజారిటీ జట్లు మూడేసి మ్యాచ్ లను పూర్తి చేశాయి. ఆర్సీబీ పాయింట్ల పట్టికలో నెం.1 స్థానంలో కొనసాగుతుండగా, డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ అట్టడుగున పదో స్థానంలో నిలిచింది. బుధవారం పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మద్య మ్యాచ్ జరుగుతుంది. ఇరుజట్లు తమ చివరి మ్యాచ్ లో గెలిచి మంచి జోరుమీదున్నాయి.

# కేకేఆర్‌తో తలపడే సన్‌రైజర్స్ తుది జట్టు ఎంపిక



ఐపీఎల్ 2025 సీజన్‌లో వరుస పరాజయాలతో చతికిలపడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం కోల్‌కతాలోని ఐకానిక్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో చిత్తయ్యింది. భారీ స్కోరే లక్ష్యంగా బ్యాటింగ్ చేస్తూ అనవసర షాట్లతో మూల్యం చెల్లించుకుంటుంది. బ్యాటింగ్ వైఫల్యంతో బౌలర్లు పూర్తిగా తేలిపోతున్నారు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో విజయం సాధించి గెలుపు బాట పట్టాలని సన్‌రైజర్స్ పట్టుదలతో ఉంది. మరోవైపు కేకేఆర్ పరిస్థితి కూడా సన్‌రైజర్స్‌లానే ఉంది. ఓటమితో ఈ సీజన్‌ను ప్రారంభించిన ఆ జట్టు.. రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయాన్నందుకుంది. కానీ ముంబై ఇండియన్స్‌తో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ క్రమంలోనే సొంతగడ్డపై సన్‌రైజర్స్‌ను కట్టడి చేయాలని కేకేఆర్ భావిస్తోంది. ఈ క్రమంలోనే ఈ పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పరాజయం అనంతరం తుది జట్టులో మార్పులు చేస్తామని కెప్టెన్ ప్యాట్ కమిన్స్ హింట్ ఇచ్చాడు. టీమ్ కాంబినేషన్‌కు సంబంధించిన ఆప్షన్స్‌ను పరిశీలిస్తామని చెప్పాడు. బ్యాటింగ్, బౌలింగ్ బలహీనతలను అధిగమించేందుకు అవసరమైతే కీలక ఆటగాళ్లను కూడా పక్కనపెడుతామని స్పష్టం చేశాడు. బ్యాటింగ్ లైనప్ బలంగానే ఉన్నా.. భారీ స్కోర్ చేయాలనే ఆలోచనలతో అనవసర షాట్లతో సన్‌రైజర్స్ మూల్యం చెల్లించుకుంటుంది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ ఇదే జరిగింది. పరిస్థితులకు తగ్గట్లే ఆడే ప్రయత్నం సన్‌రైజర్స్ చేయలేకపోతుంది. కేకేఆర్‌తో మ్యాచ్ గెలవాలంటే సన్‌రైజర్స్ తమ అప్రోచ్‌ను మార్చుకోవాలి. ప్రతీసారి 300 పరుగులే లక్ష్యంగా ఆడితే కుదురదు. అయితే టీమ్‌కాంబినేషన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్పులు చేసే అవకాశం ఉంది. తొలి మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన అభినవ్ మనోహర్‌పై వేటు వేయనున్నారు. అతని స్థానంలో సచిన్ బేబీ లేదా అథర్వ టైడ్‌ను ఆడించవచ్చు. గత మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన వియాన్ మల్డర్‌ను కూడా తప్పించనున్నారు. ఆడమ్ జంపాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడుకోనున్నారు. బౌలింగ్ విభాగంలో కూడా మార్పులు జరిగే అవకాశం ఉంది. గత మ్యాచ్‌లో జీషన్ అన్సారీ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. కాబట్టి అతను తుది జట్టులో కొనసాగించే అవకాశం ఉంది. పేస్ విభాగంలో కూడా మార్పులు జరగనున్నాయి. హర్షల్ పటేల్ స్థానంలో జయదేవ్ ఉనాద్కత్‌ను తుది జట్టులోకి తీసుకోవచ్చు. బ్యాటింగ్ విభాగంలో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ శుభారంభం అందించాల్సిన అవసరం ఉంది. ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్‌లతో పాటు అనికేత్ వర్మ చెలరేగితే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తిరగుండదు. గత మ్యాచ్‌లో యువప్లేయర్ అనికేత్ వర్మ హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. భారీ సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. కానీ అతనికి మరో ఎండ్‌లో సహకారం లభించలేదు. బౌలింగ్ విభాగంలో షమీ, ప్యాట్ కమిన్స్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయాల్సి ఉంది. ముఖ్యంగా షమీ వైఫల్యం ఆరెంజ్ ఆర్మీని ఆందోళనకు గురిచేస్తోంది.కేకేఆర్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్/సచిన్ బేబీ/అథర్వ టైడ్, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్/జయదేవ్ ఉనాద్కత్, జీషన్ అన్సారీ, మహమ్మద్ షమీ ఇంపాక్ట్ ప్లేయర్: ఆడమ్ జంపా/కామిందు మెండీస్.

# ఐపీఎల్‌లో అదిరిపోయే అరంగేట్రం..

**● రూ.30 లక్షలు దక్కించుకున్న అశ్వని కుమార్**



ఐపీఎల్? 18వ సీజన్?లో యంగ్ ప్లేయర్స్ దుమ్ము రేపుతున్నారు. అనామకులుగా లీగ్?లోకి ఎంట్రీ ఇచ్చి తమ ప్రదర్శనలతో సగర్వంగా క్రికెట్ ప్రంపచానికి వారిని వారు పరిచయం చేసుకుంటున్నారు. ఇటీవల సూపర్ ఇన్నింగ్స్?తో ముంబయి జట్టుకు చెందిన విఘ్నేశ్ పుతూర్ మెరిశాడు. ఇప్పుడు అదే జట్టు నుంచి మరో పేస్ సంచలనం క్రికెట్ ప్రపంచానికి పరిచయమయ్యాడు. అతడే అశ్వని కుమార్. మొహాలికి చెందిన అశ్వని కుమార్ ఐపీఎల్‌లో అదిరిపోయే అరంగేట్రం చేశాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లోనే 3 ఓవర్లలో 24 పరుగులు సమర్పించి 4 వికెట్లు కూల్చి రికార్డు సృష్టించాడు. కోల్‌కతా నడ్డి విరిచి 116 పరుగులకే ఆలౌట్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఆడిన ఫస్ట్ మ్యాచ్‌తోనే అదరగొట్టిన అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఇటీవలే ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. తన కుమారుడికి క్రికెటంటే ప్రాణం అని, ఎప్పటికప్పుడు తన స్కిల్?ను పెంచుకునేందుకు పరితపించేవాడని అశ్విని నాన్న హర్కేశ్ కుమార్ అన్నాడు. ' అశ్విని కుమార్ ఎండనక, వాననక చాలా కష్టపడేవాడు. శిక్షణకు అస్సలు దుమ్మా కొట్టేవాడు కాదు. ట్రైనింగ్ ముగించుకుని ఎప్పుడో రాత్రి పదిగంటలకు ఇంటికి వచ్చేవాడు. తిరిగి ఉదయం అయిదుగంటలకే క్రికెట్ అకాడమీకి వెళ్లేవాడు. కొన్నిసార్లు సైకిల్ మీద కూడా అంతదూరం వెళ్లేవాడు అశ్విని. మరి కొన్ని సందర్భాల్లో షేర్‌ఆటోలో వెళ్లేందుకు రూ.30 నన్ను అడిగి తీసుకునేవాడు. అలాంటి అశ్విని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ రూ.30 లక్షలకు వేలంలో కొనుగోలు చేసింది. తాను తీసుకున్న ప్రతిపైసాకూ అశ్విని న్యాయం చేశాడు. మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి వికెట్లు పడగొట్టాడు. ముంబయి విజయానికి కృషి చేశాడు' అని హర్కేశ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశాడు. కాగా యంగ్ టాలెంట్?ను ప్రోత్సహించడంలో ముంబయి ఇండియన్స్ ఎప్పుడూ ముందుంటుంది. గత దశాబ్ద కాలంలో పలువురు యువ ప్లేయర్లలో ఉన్న ప్రతిభ గుర్తించి వేలంలో కొనుగోలు చేసింది. అలా యంగ్ ప్లేయర్స్?కు ముంబయి ఇప్పటికీ ఎంతో మందికి అవకాశాలు కల్పించింది. వారు ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయి క్రికెట్?లో రాణిస్తున్నారు. అలా ప్రస్తుత సీజన్?లో అశ్వని కుమార్, విఘ్నేశ్ పుతూర్ వెలుగులోకి వచ్చారు. అయితే ఆ ఫ్రాంచైజీ కొత్త టాలెంట్?ను గుర్తించడంలో మేనేజ్?మెంట్ టీమ్? కీలక పాత్ర పోషిస్తుంది. దేశీయ క్రికెట్, లీగ్?ల్లో ఆడుతున్న టాలెంటెడ్ ప్లేయర్స్?ను గుర్తించి ఈ టీమ్? యాజమాన్యం దృష్టికి తీసుకుస్తుంది. ఆ తర్వాత వారిని వేలంలో కొనుగోలు చేసి అవకాశాలు కల్పిస్తున్నారు. డిఫరెంట్ యాక్షన్?తో పేసర్ జస్ప్రీత్ బుమ్రాలోని టాలెంట్?ను గుర్తించిన ముంబయి 2013లో కొనుగోలు చేసింది.2015, 2017, 2019, 2020లో ముంబయి ఇండియన్స్ ఐపీఎల్ టైటిల్ గెలవడంలో హార్దిక్ కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం టీమ్ ఇండియా పరిమిత ఓవర్ల జట్టులో సభ్యుడు. 2024 టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ భారత్ గెలవడంలో పాండ్య పాత్ర ఉంది. మరోవైపు, కృనాల్ పాండ్యను 2016 వేలంలో ముంబయి కొనుగోలు చేసింది. ప్రస్తుతం టీమ్‌ఇండియా తరఫున వన్డే, టీ20లు ఆడుతున్నాడు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మను 2022 మెగావేలంలో అతడిని దక్కించుకుంది. తనదైన శైలిలో ఆడుతూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. దీంతో టీమ్‌ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం టీ20 ఫార్మాట్?లో రెగ్యులర్ ప్లేయర్?గా ఉన్నాడు. అద్భుతమైన షాట్ సెలెక్షన్, టాలెంట్?తో రాణిస్తున్న తిలక్ భవిష్యత్తులో భారత్ తరఫున మూడు ఫార్మాట్లలో ఆడే అవకాశం ఉంది.

# బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్న కోహ్లీ

**- సిడ్నీ సిక్సర్ ఫ్రాంచైజీ అధికారిక ప్రకటన**

క్రికెట్ డొమెస్టిక్? లీగ్?ల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రేజ్ వేరు. ఈ లీగ్?లో ఆడేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఆసక్తి కనబరుస్తారు. వేలంలో తమ పేరును నమోదు చేసుకుంటారు. అయితే మన ఆటగాళ్లు మాత్రం ఇతర దేశాల డొమెస్టిక్ లీగ్?ల్లో ఆడడం చాలా అరుదు. కానీ, టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బిగ్?బాష్ లీగ్?లో ఆడనున్నట్లు ఓ ఫ్రాంచైజీ అఫీషియల్?గా పోస్ట్ షేర్ చేసింది. క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా దేశవాళీ టోర్నీ బిగ్?బాష్ లీగ్?లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో సిడ్నీ సిక్సర్స్ జట్టుకు రెండేళ్లపాటు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఏంటీ? విరాట్ బిగ్?బాష్?లో ఆడుతున్నాడా? నమ్మశక్యంగా లేదా? అవును ఈ విషయాన్ని స్వయంగా సిడ్నీ సిక్సర్ ఫ్రాంచైజీనే అధికారికంగా ప్రకటించింది. తమ సోషల్ మీడియాలో 'వెల్?కమ్ కింగ్? కోహ్లీ' అంటూ పోస్ట్ షేర్ చేసింది. దీంతో విరాట్? అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. 'వెల్?కమ్? విరాట్' అంటూ అక్కడి అభిమానులు సైతం కామెంట్ చేస్తున్నారు. ఇక ఐపీఎల్?లోనే కాకుండా బిగ్?బాష్? లీగ్?లోనూ విరాట్? బ్యాటింగ్? చూడవచ్చని సంబర పడిపోతున్నారు. కానీ, ఇది నిజం కాదు. ఏప్రిల్ 1 సందర్భంగా సదరు ఫ్రాంచైజీ అభిమానులను ప్రాంక్ చేసింది. 'ఏప్రిల్ ఫూల్స్?' చేసినట్లు అసలు విషయం చెప్పింది. అయితే సిడ్నీ సిక్సర్స్? మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఈ పోస్ట్? పెట్టింది. ఇది సోషల్ మీడియాలో వైరల్?గా మారి ట్రెండింగ్?లోకి దూసుకొచ్చింది. నెటిజన్లు, అభిమానులు విరాట్?కు ఆ ఫ్రాంచైజీతో అగ్రిమెంట్ ఎప్పుడు జరగిందోనని ఇంటర్నెట్?లో తెగ వెతికేశారు. కానీ, ఈ పోస్ట్ చేసిన దాదాపు ఐదు గంటల తర్వాత ఆ ఫ్రాంచైజీయే 'ఏప్రిల్ ఫూల్స్?' చేశామంటూ అసలు మేటర్ రివీల్ చేసింది.



# మళ్లీ ప్రభాస్‌తో నట్టించనున్న దిశాపటాని



పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు డార్లింగ్. ఇదిలా ఉంటే.. డార్లింగ్ సరసన మరోసారి ఛాన్స్ కొట్టేసింది బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ. ఇప్పటికే ప్రభాస్ తో కలిసి ఓ సినిమాలో నటించి మెప్పించింది దిశా పటానీ. కొన్నాళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సరైన హిట్టు కోసం ఎదురుచూస్తున్న ఈఅమ్మడుకు.. ఇప్పుడు ప్రభాస్ సరసన వరుస ఆఫర్స్ వస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా దిశా పేరు మారుమోగుతుంది. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన దిశా పటానీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని హైలెట్ అయ్యింది. ఆ తర్వాత వరుణ్ తేజ్ సరసన లోఫర్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో ఆమె బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ అక్కడే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. చాలా కాలం తర్వాత ఇటీవల నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి చిత్రంలో ప్రభాస్ జోడిగా కనిపించింది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో మరోసారి పాపులర్ అయ్యింది. ఇక ఇప్పుడు మరోసారి ప్రభాస్ సరసన కనిపించనుందట. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో డార్లింగ్ నటిస్తున్న సినిమాలో ఇమాన్వీ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మరో హీరోయిన్ దిశా పటానీ కనిపించనుందని అంటున్నారు.



# అందం, అభినయంతో అదరగొడుతున్న పాయల్‌రాజ్‌పుత్

ఆర్ ఎక్స్ 100 సినిమాతో మంచి పాపులారిటీ సంపాదించుకున్న చిన్నది పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ తన అందచందాలతో ఎప్పుడూ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతుంటుంది. తాజాగా ఈ బ్యూటీ షార్ట్ డ్రెస్ లో తన గ్లామర్ తో కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. డెమిన్ క్లాత్ తో తయారు చేసిన ఈ డ్రెస్ లో ఋ అమ్మడు చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ పాయల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చేసిన సినిమాలు తక్కువే అయినా ఈ బ్యూటీ యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆర్ ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. మరీ ముఖ్యంగా ఈ సినిమాలో పాయల్ తన గ్లామర్ తో కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. పాయల్ రాజ్ పుత్ మొదటి సినిమా మంచి గుర్తింపు తెచ్చినప్పటికీ అంతగా అవకాశాలు రాలేదు. ఆర్ ఎక్స్ 100 సినిమా తర్వాత పాయల్ డిస్కో రాజా, వెంకీ మామా, అనగనగా ఓ అతిథి, పకపా. మాయాపేటిక,మంగళ వారం వంటి సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో మంగళవారం మూవీతో మరోసారి ఈ అమ్మడుకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాలో పాయల్ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ ఎప్పుడూ తన వరస ఫొటో షూట్ తో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ నటి, డెమిన్ క్లాత్ తో తయారు చేసిన సింగిల్ పీస్ షాట్ ధరించి తన అందాలతో మత్తెక్కిస్తుంది. డిఫరెంట్ ఫోజులతో ఉన్న ఈ ఫొటోలు నెటిజన్స్ ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

# శ్రీలీలకు నిరాశను కలిగించిన రాబిన్‌హుడ్



తెలుగులో వరుస హిట్లతో అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల. బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ గా దూసుకుపోయింది ఈ ముద్దుగుమ్మ. ధమాకా సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారి పోయింది. ఈ సినిమాలో తన ఎనర్జిటిక్ డ్యాన్సులతో అదరగొట్టింది. కానీ ఆ తర్వాత ఈ అమ్మడు ఖాతాలో అదే స్థాయిలో హిట్టు రావడం లేదు. కొన్నాళ్లుగా ఆమె చేస్తున్న ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతూనే ఉన్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్?ట్రార్డినరీ మ్యాన్ ఇలా శ్రీలీల నటించిన అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను నిరాశపరుస్తున్నాయి. ఆ తర్వాత వచ్చిన గుంటూరు కారం సినిమాతో ఓ హిట్ పడింది. కానీ ఈ సినిమా శ్రీలీలకు అంతగా క్రేజ్ రాలేదు. ఇక గుంటూరు కారం సినిమా తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న శ్రీలీల.. ఇప్పుడు రాబిన్ హుడ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఈ సినిమా ఇటీవలే థియేటర్లలో రిలీజ్ రాగా.. మిశ్రమ స్పందన వచ్చింది. ఈ సినిమాతో శ్రీలీలకు మరోసారి నిరాశే ఎదురయ్యింది. నిజానికి ఈ మూవీలో ముందుగా రష్మిక చేయాల్సింది. కానీ డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో ఆమె స్థానంలోకి శ్రీలీల వచ్చింది. దీంతో ఇప్పుడు ఈ అమ్మడు ఖాతాలో మరో ఫ్లాపు వచ్చి చేరింది.

# శోభితకు బంపరాఫర్

## - తమిళ దర్శకుడు సినిమాలో అవకాశం



అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.

# సినిమాలు లేక ఖాళీగా ఉన్న సమయంలో పెళ్లి చేసుకున్నా : అదితి

ఇటీవలి కాలంలో చాలా మంది ముద్దుగుమ్మలు పెళ్లి పీటలెక్కారు. కొందరు లవ్ మ్యారేజ్ చేసుకోగా, మరి కొందరు పెద్దలు చూసిన వ్యక్తిని మనువాడారు. అయితే ఇటీవల నటుడు సిద్ధార్థ్‌ని వివాహం చేసుకొని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది అదితి రావు హైదరి. మహా సముద్రం సినిమాలో హీరోయిన్ గా నటించిన అదితి రావు హైదరి తో షూటింగ్ సమయంలో సిద్దార్థ్ కి పరిచయం కాగా, ఆ పరిచయం ప్రేమగా మారి పెళ్లి వరకు వెళ్లింది. ఇరు కుటుంబాల సమక్షంలో వివాహం వైభవంగా జరిగింది. వనపర్తి పెళ్లికి వేదిక అయింది. సిద్ధు, అదితిలు పెళ్లి తర్వాత సోషల్ మీడియాలో తమ పిక్స్ షేర్ చేసుకుంటూ నువ్వే నా సూర్యుడు, నువ్వే నా చంద్రుడు.. నువ్వు నా తారా లోకం అంటూ మిసెస్ అండ్ మిస్టర్ సిద్ధు అని అదితి రావు ఇన్ స్టా లో పోస్ట్ పెట్టగా, ఆ పోస్ట్ నెట్టింట వైరల్ అయింది. అయితే అదితి తన సినీ ప్రస్థానాన్ని 2006లో మలయాళ చిత్రం "ప్రజాపతి"తో ప్రారంభించింది. ఇందులో ఆమె మమ్ముట్టి సరసన నటించింది. ఇక ఆ తర్వాత వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంది. ఆమె తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. హిందీలో "ఢిల్లీ 6", "రాక్‌స్టార్", "పద్మావత్" వంటి చిత్రాల్లో నటించగా, తెలుగులో "సమ్మోహనం", "మహాసముద్రం" వంటి సినిమాల్లో నటించి అలరించింది. అదితిలో మంచి టాలెంట్ ఉన్నా కూడా ఆమెకి పెద్ద హిట్స్ పడలేదు. ఆమెకి భరతనాట్యం కూడా వచ్చు. చాలా బాగా చేస్తుంది. అయితే హీరమండి సినిమాలో తన నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయంటూ రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది అదితి. హీరామండి తర్వాత తనకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు.. నా నటనకు , డాన్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చిన అవకాశాలు రాకపోవడం బాధ అనిపించింది. అయితే సినిమాలు లేక ఖాళీగా ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నా అని తెలిపింది. ఇక అదితి ఆమె 1978 అక్టోబర్ 28న హైదరాబాద్‌లో జన్మించింది. ఆమె తల్లి విద్యా రావు, ఒక ప్రముఖ శాస్త్రీయ గాయని, తండ్రి ఎహ్సాన్ హైదరి. అదితి రాజకీయంగా ప్రముఖమైన కుటుంబాల నుండి వచ్చింది.



# ధనుష్ డైరెక్టర్‌లో రామ్‌చరణ్..?





దక్షిణాది చిత్రపరిశ్రమలో స్టార్ హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ధనుష్. నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నాడు. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ హీరోకు విపరీతమైన ఫ్యాన్ పాలోయింగ్ ఉంది. అలాగే హిందీలోనూ పలు సినిమాలతో అలరించాడు ధనుష్. తుళ్లువతో ఇలామై సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసిన ధనుష్.. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాలతో అడియన్స్ ముందుకు వచ్చాడు. హీరోగానే కాకుండా కంటెంట్ ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇన్నాళ్లు తమిళంలో వరుస సినిమాల్లో నటించిన ధనుష్.. ఇటీవలే సార్ సినిమాతో నేరుగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇటీవలే జాబిలమ్మ నీకు అంత కోపమా సినిమాతో దర్శకుడిగా మరో సక్సెస్ అందుకున్నాడు. తాజాగా మరో సినిమాను రూపొందించేందుకు సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తుంది. జాబిలమ్మా నీకు అంత కోపమా సినిమా తర్వాత ధనుష్, అజిత్ హీరోగా ఓ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వినిపించాయి. అయితే దీని గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ధనుష్ కొత్త సినిమా గురించి మరో క్రేజీ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. ధనుష్ తెరకెక్కించే కొత్త సినిమాలో హీరోగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నట్లు టాక్. ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు రామ్ చరణ్. ఇటీవలే గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన చరణ్.. ప్రస్తుతం పెద్ది చిత్రంలో నటిస్తున్నాడు. డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ధనుష్ దర్శకత్వంలో చరణ్ నటించనున్న సినిమాపై క్యూరియాసిటి నెలకొంది. వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా గురించి త్వరలోనే అప్డేట్స్ రానున్నాయట. ప్రస్తుతం ధనుష్ కుబేర, ఇడ్లీ కడై చిత్రాల్లో నటిస్తున్నాడు. అలాగే 'తేరే ఇషాక్ మైన్' అనే హిందీ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో కృతి సనన్ ప్రధాన పాత్రలో నటిస్తుంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656